# ప్రజా తపన

prajathapana.com

*News that matters*




**సత్యం, పవిత్రత,నిస్వార్థం, భూనభోంతరాల్లోని ఏ శక్తీ ఈ సుగుణములతోజాజ్వల్యమానం గా ప్రకాశించే వారి నీడనైనా తాకలేదు. విశ్వమంతా ఒక్కటై ఎదిరించినా వారు ప్రతిఘటించగలరు.**

**- స్వామి వివేకానంద**


సంపుటి :01   సంచిక:84   ఆదివారం 14   మే 2023   మిరియాల. మంజునాథ ఆధ్వర్యంలో   పేజీలు :08   ధర :05/-


# హస్తానికి జై కొట్టిన కర్ణాటక

## గ్రాండ్ విక్టరీ సాధించిన కాంగ్రెస్

**బెంగళూరు:**

కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గ్రాండ్ విక్టరీ కొట్టింది.. సర్వేలు, ఎగ్జిట్‌పోల్స్‌కు మించి మెజార్టీ సీట్లు సాధించే దిశగా దూసుకుపోతోంది.. ఇప్పటికే 137 స్థానాల్లో విజయాన్ని ఖరారు చేసుకున్న ఆ పార్టీ.. మరికొన్ని స్థానాల్లో విజయం ఖాయం అంటోంది.. ఇదే సమయంలో.. మొన్నటి వరకు అధికారంలో ఉన్న బీజేపీ, విపక్ష జేడీఎస్ రెండూ కలిసినా.. ఏమీ చేయలేని పరిస్థితి.. ఇంత వరకు బాగానే ఉంది.. ఊహించని మెజార్టీ అందుకున్న కాంగ్రెస్ పార్టీలో సీఎం అయ్యేది ఎవరు? గతంలో ముఖ్యమంత్రిగా పనిచేసిన అనుభవం ఉన్న సిద్ధరామయ్య మరోసారి సీఎం సీటు ఎక్కుతారా? కర్ణాటక కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఉన్న ట్రబుల్ షూటర్‌గా పేరుపొందిన డీకే శివకుమార్ ముఖ్యమంత్రి బాధ్యతలు

02



## కర్ణాటక కాంగ్రెస్‌కు అభినందనలు



**బెంగళూరు:**

కర్ణాటక ఎన్నికల్లో విజయం సాధించిన కాంగ్రెస్‌ను పధాని మోదీ అభినందించారు. భాజపా కోసం కష్టపడి పని చేసిన పార్టీ కార్యకర్తలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కర్ణాటకలో కాంగ్రెస్ 136 సీట్లు సాధించి.. ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు సిద్ధమవుతున్న విషయం తెలిసిందే. 'కర్ణాటకలో విజయం సాధించిన కాంగ్రెస్ పార్టీకి అభినందనలు. ప్రజల ఆకాంక్షలను ఆ పార్టీ నెరవేర్చాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నా' అని మోదీ ట్వీట్ చేశారు. 'కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో భాజపాకి మద్దతు తెలిపిన వారందరికీ కృతజ్ఞతలు. అకుంఠిత దీక్షతో పని చేసిన ప్రతి ఒక్క భాజపా కార్యకర్తను అభినందిస్తున్నా.

02



## కింగ్ మేకర్ ఆశలు అడియాసలు

**బెంగళూరు :**

కర్ణాటక ఎన్నికల్లో మళ్లీ 'కింగ్ మేకర్' కావాలనుకున్న జేడీఎస్ ఆశలు గల్లగంతయ్యాయి. రాష్ట్ర రాజకీయాల్లో చక్రం తిప్పాలనుకున్న జేడీఎస్ నేత హెచ్‌డి కుమారస్వామి కి పార్టీ ఫలితాలు షాకిచ్చాయి. కాంగ్రెస్ ఉవ్వెత్తున ఎగసిపడి మెజారిటీ మార్క్‌ను దాటేయగా, జేడీఎస్ మూడో స్థానానికే పరిమితమైంది. దీంతో ఎక్కడ తేడా కొట్టిందనే దానిపై జేడీఎస్ అంతర్మథనంలో పడింది. కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో 73.19 శాతం ఓటింగ్ నమోదైంది. శనివారం ఉదయం నుంచి కౌటింగ్ చురుకుగా సాగుతూ వచ్చింది. ఒకసారి కాంగ్రెస్‌కు ఆధిక్యం, మరోసారి బీజేపీకి ఆధిక్యం అన్నట్టుగా ఓట్ల లెక్కింపు సరళి సాగి, చివరకు కాంగ్రెస్ మెజారిటీ స్థానాలను కైవసం చేసుకుంది. మరోసారి కింగ్‌మేకర్‌గా చక్రం తిప్పాలని ఆశించిన జేడీఎస్ మూడో స్థానానికే పరిమితమైంది.

02

## గంగమ్మను దర్శించుకున్న జగద్గురువు శ్రీశ్రీశ్రీ సిద్ధేశ్వరానంద భారతీ మహాస్వామి

**తిరుపతి**

గంగమ్మ తల్లి దర్శనానికి రావడం అనేది ఎంతో అదృష్టం చేసుకున్నటువంటి వాళ్ళకే గంగమ్మ దర్శనం లభించదని పరమహంస పరి వ్రాజకాచార్యలు,కుర్తాళం శంకరాచార్య లు, మంత్ర స్వరూపులు, నడిచేదేవం,జగద్గురువు శ్రీశ్రీశ్రీ సిద్దేశ్వరానంద భారతీ మహస్వామి వారు పేర్కొన్నారు.శనివారం ఉదయంశ్రీ తాత య్య గుంట గంగమ్మ ఆలయం చేరుకోగా తిరుపతి శాసన సభ్యులు భూమన కరుణాకర్ రెడ్డి,మేయర్ శిరీష్, ఆలయ ధర్మకర్త మండలి చైర్మన్ పట్టా గోపి యాదవ్ ఆలయ ఈఓ మునికృష్ణయ్య ఆలయ అర్చకులు పూర్ణ కుంభ స్వాగతం పలికారు.గంగమ్మ తల్లిని దర్శించుకున్న అనంతరం ఆలయం నందు మీడియాతో మాట్లాడుతూ నారాయణ సమారంభావం అత్యంత సంతోషకర మైనటువంటి గంగమ్మ తల్లి దర్శనానికి రావడం అనేది ఎంతో అదృష్టం

02





## ట్విటర్ కొత్త సీఈవో లిండా యాకారినో!

న్యూయార్క్, మే 13, (న్యూస్ పల్స్) సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ట్విట్టర్‌కు కొత్త సీఈవోని కనుగొన్నట్లు ప్రస్తుత సీఈవో ఎలాన్ మస్క్ ప్రకటించారు. మరో 6 వారాల్లో ఆమె పని ప్రారంభిస్తారంటూ

02

## ఓటమిని అంగీకరించిన బసవరాజ్ బొమ్మై

**బెంగళూరు :**

అసెంబ్లీ ఎన్నికల్లో విజయం కోసం తాము శక్తివంచన లేకుండా శాయశక్తులా కృషి చేశామని, అయినా విజయం సాధించడంలో విఫలమయ్యామని కర్ణాటక ముఖ్యమంత్రి బసవరాజ్ బొమ్మై వ్యాఖ్యానించారు. తాము ఓటమిని అంగీకరిస్తున్నామని చెప్పారు. ఇవాళ మధ్యాహ్నం ఒంటిగంట వరకు వెల్లడైన ఫలితాల ప్రకారం కాంగ్రెస్ పార్టీ దాదాపు 20 స్థానాల్లో విజయం సాధించింది. మరో 110కి పైగా స్థానాల్లో ఆధిక్యంలో కొనసాగుతున్నది.ఈ నేపథ్యంలో సీఎం బసవరాజ్ బొమ్మై మీడియాతో మాట్లాడుతూ తాము ఓటమిని



అంగీకరిస్తున్నామని ప్రకటించారు. ప్రధాని నరేంద్రమోదీ, ఇతర నేతలు, కార్యకర్తలు అందరం సమిష్టిగా కృషిచేసినా కావాల్సిన మార్క్ సాధించలేకపోయామని చెప్పారు. పూర్తి ఫలితాలు వెల్లడైన తర్వాత తాము సమగ్ర విశ్లేషణ చేసుకుంటామని, లోపాలను సరిదిద్దుకుని లోక్‌సభ ఎన్నికల్లో మెజారిటీ సీట్లు సాధిస్తామని అన్నారు.

## జనాభా ప్రకారం బిసిలకు వాటా ఇవ్వాలి

**చట్టసభలలో బిసి లకు 50% రిజర్వేషన్లు పెట్టాలి**

**కేంద్రంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలి**

**ఆర్.కృష్ణయ్య**

**గుడివాడ :**

పార్లమెంటులో బీసీ బిల్లు పెట్టి చట్టసభలలో 50% రిజర్వేషన్లు పెట్టాలని, కేంద్రంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని రాజ్యసభ సభ్యులు జాతీయ బీసీ

02



ప్రజా తపన
prajathapana.com

# సదాశివరాయలు కాలంనాటి బావి గుర్తింపు...!

**చరిత్రకారుడు, రచయిత**

**బొమ్మి శెట్టి రమేష్**

**ప్రజా తపన,కడప జిల్లా**

మైదుకూరు మండలం తిప్పిరెడ్డిపల్లె ఎర్ర చెరువు కు సమీపంలోని పుట్టక కనుమ దిగువ భాగ%శీ%లోని పడమర వైపు సదాశివరాయలు కాలం నాటి బావిని గుర్తించినట్లు రచయిత, చరిత్రకారుడు బొమ్మిశెట్టి రమేష్ శనివారం మీడియాకు తెలిపారు.తిప్పిరెడ్డిపల్లె ఎర్ర చెరువు గుండా ఒకటిన్నర మైలు దూరం ప్రయాణి%శీ% చి ఈ బావిని కనుగొన్నట్లు బొమ్మిశెట్టి చెప్పారు..

పెద్ద వంక ఆ వంకకు ఒక పిల్ల వంక కలిసే ప్రాంతానికి పడమర వైపు ఈ భావి ఉందని ఆ బావికి "వీర్ల బా దవ బావి" పేరు అని ఆయన వివరించారు..

వీర్ల బాడవ బావి కి పడమర వైపు అత్యంత సుందరమైన పార్వతి దేవి విగ్రహ%శీ% ఉండే దని గతంలో ఆ విగ్రహాన్ని చూసిన తిప్పిరెడ్డి పల్లె వాసి నడిపి వెంకటయ్య తనకు చెప్పారని రమేష్ తెలిపారు..

ప్రస్తుతం ఆ విగ్రహన్ని గుర్తించలేక పోయానని చెప్పారు.



ఎర్ర బరక ప్రాంతంలోని వీర్ల బాడవా బావికి ఎడమవైపుగా ఆనాటి నివాస గృహాల గోడల ఆనవాళ్లు ఇప్పటికీ ఉన్నాయని చరిత్రకారుడు చెప్పారు.. ఈ గోడలు ప్రస్తుతం శిథిలావస్థకు చేరుకున్నాయని ఆయన వివరించారు..

ఎర్రబరక ప్రాంతం ప్రస్తుతం ముల్ల చెట్లతో దట్టంగా అల్లుకొని ప్రయాణించడానికి వీలు లేకుండా ఉందని రచయిత తెలిపారు..తిప్పిరెడ్డిపల్లె వాసులు నడిపి సుబ్బరాయుడు, యాపరాల చెంద్రాయుడు, ముదిరెడ్డిపల్లె సుబ్బారెడ్డి అందించిన సమాచారంతో అక్కడికి అత్యంత కష్టంగా చేరుకొనిబావికి నివాస గృహాల గోడల ఆనవాళ్లు భారత పురావస్తు పరిశోధన శాఖ డైరెక్టర్ మునిరత్నం రెడ్డి ఛాయాచిత్రాలను వాట్సప్ ద్వారా పంపించగా డైరెక్టర్ వీర్ల బా దవా బావి రాళ్ళను ,నివాస గోడల రాళ్లను పరిశీలించి ఇవి సదాశివరాయల కాలం నాటివనితనకు డైరెక్టర్ చెప్పారని తెలిపారు.

# హస్తానికి జై కొట్టిన కర్ణాటక

(మొదటిపేజీ తరువాయి)

స్వీకరిస్తారా? అనే చర్చ ఇప్పుడు జోరుగా సాగుతోంది.అయితే, శివకుమారా లేక సిద్ధిరామయ్యా..? అనే విషయంలో ఇంకా క్లారిటీ లేదు. సిద్ధిరామయ్యే సీఎం అవుతారని కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నాయి. కానీ, డీకే శివకుమార్‌కు కూడా ఆ పోస్టు దక్కే ఛాన్స్ ఉన్నట్లు ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఇప్పటి వరకు వెలువడిన ఫలితాల్లో తన హవా కొనసాగిస్తూ.. కాంగ్రెస్ పార్టీ 137 స్థానాల్లో ఆధిక్యంలో కొనసాగుతుండగా.. బీజేపీ 62 స్థానాలకు పరిమితం అయ్యింది.. ఇక, జేడీఎస్ అయితే దారుణంగ దెబ్బతిని 21కే పరిమితం అయ్యింది.. మరో నలుగురు స్వతంత్ర అభ్యర్థులు గెలుపు దిశగా సాగుతున్నారు.. అయితే, ఈ రోజు సాయంత్రానికి సీఎం అభ్యర్థి ఎవరు? అనే విషయంలో క్లారిటీ వచ్చే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది..ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన రాహుల్ గాంధీ.. కర్ణాటకలో విద్వేష రాజ్యం ముగిసింది.. ప్రేమతో కర్ణాటక ప్రజలు కాంగ్రెస్‌ను గెలపించారు.. ఇది మనందరి విజయం.. కర్ణాటక ప్రజలకు, కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు, శ్రేణులకు ధన్యవాదులు తెలిపారు.. ఇక, ఇతర రాష్ట్రాల్లోనూ కాంగ్రెస్ విజయం సాధించబోతోందనే నమ్మకాన్ని వ్యక్తం చేశారు రాహుల్.. కానీ, కాబోయే సీఎం ఎవురు? అనే విజయాన్ని దాటవేశారు రాహుల్ గాంధీ.. అయితే, ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తొలి కేబినెట్‌లోనే నెరవేరుస్తామని స్పష్టం చేశారు రాహుల్.మరోవైపు.. కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో గొప్ప తీర్పు ఇచ్చిన ఆ రాష్ట్ర ప్రజలకు కాంగ్రెస్ పార్టీ జాతీయాధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు మల్లికార్జున్ ఖర్గే కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రజలు తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటామని చెప్పారు. ఎన్నికల మేనిఫెస్టోలో హామీ ఇచ్చినట్టుగానే తాము అధికారం చేపట్టగానే అన్ని ప్రజా సంక్షేమ పథకాలను అమలు చేస్తామన్నారు. పార్టీ గెలుపు కోసం సోనియా, రాహుల్, ప్రియాంక తమవంతు కృషి చేశారని, సోనియాగాంధీ ఆరోగ్యం బాగాలేకపోయినా కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారని, వాళ్లకు కూడా కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని ఖర్గే చెప్పుకొచ్చారు.. అయితే, కాంగ్రెస్ అగ్రనాయకత్వం కూడా సీఎం అభ్యర్థి ఎవరు? అనే విషయంలో స్పందించడంలేదు.. అంతర్గతంగా చర్చించన తర్వాతే సీఎల్పీ నేతలను ఎన్నుకునే అవకాశం ఉన్నట్టు సమాచారం..

**ట్రెండ్ ఫాలో అయ్యారు...**

కర్నాటక ఫలితాలు చూస్తుంటే 38 ఏళ్ల ట్రెండ్‌ను కన్నడ ఓటర్లు కొనసాగిస్తున్నట్టు స్పష్టమవుతోంది. అధికారంలో ఉన్న పార్టీకి తిరిగి అధికారం అప్పగించకూడదన్న సంప్రదాయం ఈ ఎన్నికల్లోనూ కనిపించింది. 2018 ఫలితాలతో పోల్చితే ఈసారి కన్నడ ఓటర్లు విస్పష్టమైన తీర్పు ఇచ్చినట్టు ట్రెండ్స్ కనబడుతున్నాయి. బరిలో 16 పార్టీలు ఉన్నా ప్రధాన పోటీ మాత్రం ఎప్పటిలాగే మూడు ప్రధాన పోటీలు ? కాంగ్రెస్, బీజేపీ, ఏఆూ మధ్యే కనిపించింది. ఒకసారి స్పష్టమైన మెజార్టీ, మరోసారి హంగ్ తీర్పు ఇచ్చే కన్నడ ఓటర్లు ఈ ఎన్నికల్లోనూ అదే ట్రెండ్ చూపారు.రిజల్ట్ ట్రెండ్స్ చూస్తుంటే కాంగ్రెస్ పార్టీ ఈజీగా 135 స్థానాల్లో విజయం సాధించారు. ఇప్పటి వరకు వచ్చిన ఫలితాల్లో కాంగ్రెస్ పార్టీ 43 శాతం ఓట్లు సాధించింది. ఇక 1985 తర్వాత ఇంత వరకు కర్నాటకలో అధికారంలో ఉన్న పార్టీ తిరిగి అధికారాన్ని చేపట్టకపోవడం సంప్రదాయంగా మారింది. ఈసారి ఈ చరిత్రను తిరగరాసేందుకు బీజేపీ తీవ్రంగా శ్రమించింది. కాని కర్నాటక ఓటర్లు తమ సంప్రదాయాన్ని మార్చుకునేది లేదని మరోసారి స్పష్టం చేశారుఇదిలా ఉంటే వాస్తవానికి దక్షిణ భారతదేశంలోని కేరళ, తమిళనాడు, కర్నాటకలో ప్రతీ ఐదేళ్లకోసారి ప్రభుత్వాన్ని మార్చే సంప్రదాయం కొన్ని దశాబ్దాలుగా సాగుతోంది. కానీ, తమిళనాడు ఓటర్లు గతంలో వరుసగా రెండుసార్లు జయలలిత నాయకత్వంలో అన్నాడీఎంకేని గెలిపించి సంప్రదాయాన్ని తిరగరాశారు. అలాగే కేరళ ఓటర్లు కూడా వరుసగా రెండుసార్లు ఒఆఈను గెలిపించి కొత్త ట్రెండ్ సృష్టించారు. ఈ క్రమంలో కర్నాటకలోనూ కొత్త సంప్రదాయం మొదలు కావచ్చని కొత్త మంది ఎన్నికల విశ్లేషకులు అంచనా వేశారు. కాని, కన్నడ ఓటర్లు మాత్రమే తమ పాత సంప్రదాయనికే మొగ్గు చూపారు.

# కర్ణాటక కాంగ్రెస్‌కు అభినందనలు

(మొదటిపేజీ తరువాయి)

రానున్న కాలంలో శక్తివంచన లేకుండా కర్ణాటకకు సేవ చేద్దాం" అని కార్యకర్తలను ఉత్సాహపరుస్తూ మరో ట్వీట్ చేశారు.

కర్ణాటక ఎన్నికల్లో ప్రధాన మోదీ విస్తృతంగా ప్రచారం నిర్వహించిన సంగతి తెలిసిందే. దాదాపు 20 సమావేశాలు, రోడ్‌షోల్లో ఆయన పాల్గొన్నారు. ప్రధాని రాకతో భాజపా శ్రేణుల్లో నూతన ఉత్సాహం వెల్లివిరిసింది. ఈసారి కూడా భాజపా విజయం తథ్యమని ధీమా వ్యక్తం చేసింది. కానీ, ఫలితాలు మాత్రం భిన్నంగా వచ్చాయి. మరోవైపు కర్ణాటకలో భాజపా పరాజయానికి పూర్తి బాధ్యత వహిస్తున్నట్లు ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి బసవరాజ్ బొమ్మై తెలిపారు. ఓటమికి గల కారణాలను విశ్లేషించుకొని 2024 లోక్‌సభ ఎన్నికలకు సిద్ధమవుతామని ఆయన అన్నారు.

"భాజపాకు ఇన్నాళ్లు సేవ చేసే అవకాశం ఇచ్చినందుకు కర్ణాటక ప్రజలకు నా హృదయపూర్వక కృతజ్ఞతలు. ప్రధానమంత్రి మోదీ నాయకత్వంలోని భాజపా కర్ణాటక ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం మరింత కృషి చేస్తుంది."

– కర్ణాటక ఫలితాలపై అమిత్ షా

# గంగమ్మను దర్శించుకున్న జగద్గురువు శ్రీశ్రీశ్రీ సిద్దేశ్వరానంద భారతీ మహాస్వామి

(మొదటిపేజీ తరువాయి)

చేసుకున్నటువంటి వాళ్లకు లభించదన్నారు. లోకంలో ఒక మాట ఉన్నది నేను ధనవంతులను గొప్పవాళ్ళ ఎక్కడ అడుగుపెట్టలేరు, గంగమ్మ తల్లి దయవల్ల సంకల్పం ఉన్న వారికె కలుగుతుందని తెలిపారు. పూర్వీకులు పెట్టినటువంటి పేరు స్మరించినటువంటి పేరు చాలా సార్ధకమైనది. సంవత్సరాల కింద ఇక్కడికి వచ్చి ఇక్కడ దేవాలయంలో కుంభాభిషేకం జరిగింది అంతేకాదు నేను 60 సంవత్సరాల నుండి ఈ దేవాలయంతో నాకు అనుబంధం ఉన్నది 60 సంవత్సరాల కింద ఎక్కడ యం ఏ చేశాను వెంకటేశ్వర యూనివర్సిటీలో అప్పటినుంచి కూడా అమ్మ యొక్క అభయం పొందుతూనే ఉన్నాముని తెలిపారు. కరుణాకర్ రెడ్డి గారు ఈ గంగమ్మ దేవాలయాన్ని ఇంత అభివృద్ధిలోకి తీసుకొని వచ్చి తన శక్తి తపస్సు అంతా కూడా రక్షించి అద్పూర్వమైన అద్భుతమైన అనన్య సామాన్యమైనటువంటి సేవ చేస్తున్నారు. నాకు కృష్ణదేవరాయల వారు చేసిన సేవ గుర్తొచ్చిందని తెలిపారు. అమ్మవారి యొక్క అభిమానకటాక్షాలు కరుణాకర్ రెడ్డి గారికి జయం లభించాలని తెలిపారు. ఈ సందర్భంగా శ్రీ శక్తిపీఠాదీశ్వరి మంత్ర మహేశ్వరి మాతాజీ శ్రీ రమ్యా నంద భారతీ స్వామి మాట్లాడుతూ అమ్మ వరప్రసాదంగా భావిస్తున్నాను అయితే ఆ మాటకి ప్రత్యక్ష నిదర్శనంగా ఇక్కడ ఉన్నటువంటి తల్లి గంగమ్మ ఎవరికైనా సరే గంగమ్మ తల్లి చాలా చనువుగా ఉంటుందని, ఎన్ని లక్షల మందికి కూడా చక్కటి ఏర్పాటు చేసి ఉండటం మాత్రమే కాకుండా చాలా సంతోషాన్ని కలిగిస్తున్నది మన రాష్ట్రానికి ఈ దేవాలయం ఒక గర్వకారణ మైనటువంటి శక్తి కేంద్రంగా మనందరం కూడా భావించవచ్చునాని, ఇటువంటి ఈ మహా క్షేత్రంలో శక్తి స్వరూపమైనటువంటి అమ్మవారిని దర్శనం చేసుకోవటం పూర్వజన్మ సుకృతంగా భావిస్తూ అమ్మ అనుగ్రహం ప్రతి ఒక్కరికి, అలాగే ప్రత్యేకంగా కరుణాకర్ రెడ్డి గారికి ఉండి, ఇంకా వైభోపేతంగా ఈ దేవాలయ అభివృద్ధి ముందుకు తీసుకెళ్లటం పాటుగా వారు కోరుకున్నటువంటి కోరికలను అమ్మవారు తీరుస్తూ ప్రజా సంక్షేమానికి మరింతగా పాటుపడేటువంటి శక్తిని వారికి ప్రసాదించాలని భావిస్తూనాన్నని తెలిపారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ పరమహంస పరి వ్రాజకాచార్యలు ,కుర్తాళం శంకరాచార్య లు, మంత్ర స్వరూపులు, నడిచేదేవం,జగద్గురువు శ్రీశ్రీశ్రీ సిద్దేశ్వరానంద భారతీ మహాస్వామికి నమస్కరిస్తూ వారితో పాటు వేంచేసిన రమ్యానంద భారతి వారి పాదపద్మానకు నమస్కరిస్తూ స్వామి వారు అమ్మవారి దర్శనం కోసం రావటం అంటే ఈ దేవాలయ ప్రాంగణమంతా పులకించి పోతుంది సాక్షాత్తు శక్తి నిమిత్తం స్వామివారి మాటతో వినలేనటువంటి నింపుకుంటున్నారు మహానుభావులు స్వామి వారు చేయగలిగినటువంటి మహా పండితులు వారు మన పట్ల చూపినటువంటి ప్రేమానురాగాలు నా జీవితకాలమంతా మేము మా హృదయంలో నా జీవితమంతా కూడా పొదిలి పట్టుకోవాల్సినటువంటి ఆదర్శంగా ఉన్నది అంతా నా మీద దయ చూపెట్టినటువంటి నా దైవ సమానులు ఉద్దేశిస్తానంత భారతి వారు ఈ రోజున ఆయన ఆలయానికి రావడం సరిగ్గా జాతర బ్రహ్మోత్సవాలు జరుగుతున్న టువంటి సమయంలో ఈ మహాను భావులు రాకపోతే ఒక మంత్రం ఒక ఆధ్యాత్మిక జ్వాల నుండి శిష్యగణంతో మహోన్న స్వామి పీఠం అద్భుతమైనటువంటి తీసుకోవాల్సిన మన ఆలయానికి రావడంతో స్వామివారి లక్షల వందనాలు సమర్పించుకుంటూనాన్ని తెలిపారుఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త మండలి కట్టా గోపి యాదవ్ ఆలయ ఈవో ముని కృష్ణయ్య ఆలయ ధర్మకర్త మండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ట్విటర్ కొత్త సీఈవో లిండా యాకారినో!

(మొదటిపేజీ తరువాయి)

గురువారం ట్వీట్ చేశారు. అయితే, ఆ వ్యక్తి ఎవరనే విషయాన్ని వెల్లడించలేదు. అయితే, ఎన్బీసీ యూనివర్సల్ ఎగ్జిక్యూటివ్ లిండా యాకారినో ట్విట్టర్ తదుపరి సీఈవో కావడానికి సిద్ధంగా ఉన్నట్లు వాల్ స్ట్రీట్ జర్నల్ రిపోర్ట్ చేసింది.44 బిలియన్ డాలర్ల ఖర్చు చేసి 2022 అక్టోబర్‌లో ట్విట్టర్‌ను కొన్న ఎలాన్ మస్క్, అప్పటి నుంచి ఆ కంపెనీ సీఈవోగా కొనసాగుతున్నారు. కానీ, తాను శాశ్వత సీఈవో కాదని, ఆ సీట్లో తాను ఎక్కువ కాలం ఉండనని గతంలోనే ప్రకటించిన మస్క్, తన వారసుడి కోసం తెగ అన్వేషించారు. ఎలాన్ మస్క్ తాజా ప్రకటనను బట్టి చూస్తే, సీఈవో కోసం సాగిన అన్వేషణ ముగిసినట్లుగా అర్థం అవుతోంది. "ట్విట్టర్‌కి కొత్త సీఈవోని తీసుకున్నట్లు ప్రకటించడానికి నేను సంతోషిస్తున్నాను. ఆమె బాధ్యతలు 6 వారాల్లో ప్రారంభమవుతాయి" అని ఎలాన్ మస్క్ ట్విట్టర్‌లో పోస్ట్ చేశారు. కొత్త సీఈవో వచ్చిన తర్వాత తన పాత్ర ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్, చీఫ్ టెక్నికల్ ఆఫీసర్‌గా (ఊూ) మారుతుందని, ఉత్పత్తులు, సాఫ్ట్‌వేర్, విభాగాల బాధ్యతలను తాను చూసుకుంటానని అదే ట్వీట్‌లో మస్క్ పేర్కొన్నారు.లిండా యాకారినో 2011 నవంబర్ నుంచి ఎన్బీసీ యూనివర్సల్‌లో పని చేస్తున్నారు. తొలుత, కేబుల్ ఎంటర్‌టైన్‌మెంట్ ు డిజిటల్ అడ్వర్టైజింగ్ సేల్స్ ప్రెసిడెంట్‌గా ఎన్బీసీ యూనివర్సల్‌లో చేరారు. ఒక సంవత్సరం తర్వాత, అడ్వర్టైజింగ్ ు క్లయింట్ పార్ట్‌నర్‌షిప్‌ల ఛైర్మన్‌గా పదోన్నతి పొందారు. వ్యక్తిగత నెట్‌వర్క్ బృందాలను ఏకతాటిపైకి తీసుకురావడం ద్వారా ఆ పదవిని సమర్థవంతంగా నిర్వహించారు. తద్వారా, కంపెనీకి ఏటా ౨10 బిలియన్లకు పైగా ఆదాయం వచ్చేలా చేశారు. 2020 అక్టోబర్‌లో, ఎన్బీసీ యూనివర్సల్‌లో గ్లోబల్ అడ్వర్టైజింగ్ ు పార్ట్‌నర్‌షిప్‌ల ఛైర్మన్‌గా పదోన్నతి పొందారు 19 సంవత్సరాల పాటు టర్నర్ ఎంటర్‌టైన్‌మెంట్ అడ్వర్టైజింగ్ సేల్స్ ు మార్కెటింగ్ అండ్ అక్విజిషన్స్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ ు సీవోవోగా యాకారినో పని చేశారు. యాకారినో ప్రతిభకు అనేక గౌరవాలు, పురస్కారాలు దక్కాయి. ఆమె పెన్ స్టేట్ యూనివర్శిటీలో టెలికమ్యూనికేషన్స్ చదివారు.బిజినెస్ ఇన్‌సైడర్ రిపోర్ట్స్ ప్రకారం, ఎలాన్ మస్క్‌కు లిండా యాకారినో స్నేహితురాలు. తాను ట్విట్టర్ సీఈవో కావాలనుకుంటున్నట్లు స్నేహితుడిని ఆమె అడిగినట్లు బిజినెస్ ఇన్‌సైడర్ రిపోర్ట్ చేసింది. ఎలోన్ మస్క్ విధానాలను యాకారినో చాలాసార్లు ప్రశంసించారు, అతనికి మద్దతుగా నిలిచారు. ఈ నేపథ్యంలో, ట్విట్టర్ తదుపరి సీఈవోగా లిండా యాకారినోను మస్క్ నియమిస్తారన్న ఊహాగానాలు వినిపిస్తున్నాయి

# కింగ్ మేకర్ ఆశలు అడియాసలు

(మొదటిపేజీ తరువాయి)

ప్రభుత్వం ఏర్పాటుపై ఎవరూ తనను సంప్రదించలేదని, తమది చిన్న పార్టీ అని కుమారస్వామి ఫలితాలు వెలువడుతున్న తరుణంలోనే వ్యాఖ్యానించి పరోక్షంగా ఓటమిని, కింగ్ మేకర్ కావాలన్న ఆలోచనకు గండిపడిన విషయాన్ని అంగీకరించారు.జేడీఎస్ ఓటమికి పలు కారణాలు ఉన్నాయి. పార్టీలో స్టార్ ప్రచారకర్తలు లేరు. కుమారస్వామి, ఆయన కుటుంబ సభ్యులే మొదట్నించీ ప్రచారకర్తలుగా పార్టీని ముందుకు తీసుకువెళ్లాల్సి వచ్చింది. పార్టీ ఓటమికి ఇదే ప్రధాన కారణమని ప్రజాభిప్రాయంగా ఉంది. అలాగే, అభ్యర్థుల ప్రకటన విషయంలో జాప్యం జరిగింది. ఎన్నికలు ప్రకటించేంత వరకూ, రామనగర అభ్యర్థిగా ఎవరు నిలబడతారనే ఆసక్తికి తెరపడలేదు. రామనగర నుంచి తనకు బదులుగా నిఖిల్ కుమారస్వామికి అనిత కుమారస్వామి టిక్కెట్ ఇప్పించారు. అయితే, నిఖిల్ కుమారస్వామి ఆ నియోజకవర్గం నుంచి ఇప్పుడు ఓటమిని చవిచూశారు. జేడీఎస్ పార్టీ ఇప్పటికీ రాష్ట్రంలో కుటుంబ రాజకీయాలను గుర్తుచేస్తూనే ఉంది. చివరి నిమిషం వరకూ హసన్ నియోజకవర్గం టిక్కెట్ ఎవరికి ఇస్తారనే విషయంలో సస్పెన్స్ కొనసాగింది. రేవణ్ణ భార్యకు ఇస్తారంటూ జోరుగా ప్రచారం జరిగినప్పటికీ, చివరకు సుప్రీత్‌కు ఆ టిక్కెట్ కేటాయించారు. హసన్‌లో సుప్రీత్ గెలిచారు. హెలెనరసిపూర్‌లో హెచ్‌డీ గెలిచారు. రేవణ్ణ కూడా గెలుపొందారు. పార్టీకి నిధులు లేకపోవడం కూడా ఒక కారణమని హెచ్‌డీ కుమారస్వామి ఎన్నికల ముందు ఇచ్చిన ఇంటర్వ్యూలో వాపోయారు. ఎన్నికల్లో గెలవాలంటే డబ్బులు కావాలని, డబ్బులు లేకుండా ఇవాళ గెలవడం కష్టమని అన్నారు. తగిన వనరులు ఉంటే మరో 20 నుంచి 30 సీట్లు గెలిచేవారమని అన్నారు.

ఎన్నికల సర్వేలన్నీ రెండు జాతీయ పార్టీలనే ప్రధానంగా పేర్కొంటూ, జేడీఎస్‌ను ఖాతరు చేయనప్పటికీ తమ పార్టీ మెజారిటీ సాధిస్తుందని ఇప్పటి వరకూ చెబుతూ వచ్చిన హెచ్‌డీ కుమార స్వామి తాజా పరిణామాలపై సూటిగా స్పందించారు. ప్రజాతీర్పును తాను గౌరవిస్తున్నానని అన్నారు. అయితే, ఈ ఓటమితో అంతా ముగిసినట్టు కాదని, తన పోరాటం కొనసాగుతూనే ఉంటుందని చెప్పారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజాతీర్పే అంతమమని అన్నారు. గెలుపు ఓటములను తాను సమానంగా స్వీకరిస్తానని ఓ ట్వీట్‌లో తెలిపారు.

# జనాభా ప్రకారం బిసిలకు వాటా ఇవ్వాలి

(మొదటిపేజీ తరువాయి)

సంక్షేమ సంఘం నాయకులు ఆర్. కృష్ణయ్య డిమాండ్ చేసారు. ఆంధ్రప్రదేశ్ బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఎన్ మారేష్ ఆధ్వర్యంలోగుడివాడ నియోజకవర్గ కమిటీ మహాత్మ జ్యోతిరావు పూలే సావిత్రిబాయి పూలే పుణ్య దంపతుల విగ్రహావిష్కరణ జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య గుడివాడ నియోజకవర్గ శాసనసభ్యులు మాజీ మంత్రి కొడాలి నాని చేతుల మీదుగా విగ్రహావిష్కరణ జరిగినది. సభాధ్యక్షుల ందారం నరసింహారావు,సభ సమన్వయకర్త రావెలకొల్లు మల్లేశ్వరం,గౌరవ అతిద ులుగా పిల్లి శుబాస్ చంద్ర బోస్, ఎం ఎల్ సి లు ఏసు రత్నం, జయమంగళం ,వెంకటరమణ, పోతుల సునీతా , ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ ఇది ప్రజాస్వామ్యదేశం అన్ని కులాలకు, సామాజిక వర్గాలకు వారి, వారి జనాభా ప్రకారం వాటా ఇవ్వాలి. అప్పుడు దేశంలో సమైక్యత, సమగ్రత, శాంతి ఉంటుంది. అందుకోసం బి.సి లకు రావలసిన వాటా కోసం మరోసారి అధ్యయనం జరుగాలి. బి.సి లకు రాజ్యాంగబద్ధమైన హక్కులు -వాటా కల్పించవలసిన సమయం ఆసన్నమైనది. రాజకీయ రంగంలో బి.సి ల ప్రాతినిధ్యం 14శాతం దాటలేదని కేంద్ర ప్రభుత్వం ఇటీవల సేకరించిన గణాంకాల ద్వార తెలిసింది.కేంద్రమంత్రి వర్గంలో, రాష్ట్ర మంత్రి వర్గంలో, లోక్ సభ, రాజ్య సభ, రాష్ట్ర అసెంబ్లీ లు, కౌన్సిల్ల లో 75 సంవత్సరాల బి.సి ల ప్రాతినిధ్యం సర్వే చేసి లెక్కించగా, 14 శాతం దాటలేదంటే బి.సి లకు ఈ ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎంత అన్యాయం జరిగిందో తెలుస్తుంది. ప్రజాస్వామ్యం ధనస్వామ్యంగా మారింది. డబ్బుల ప్రభావం ఎన్నికల మీద విపరీతంగా ఉంది. ఇలాంటి పరిస్థితులలో డబ్బులు లేని బి.సి లు ఎన్నికలలో గెలవలేరు. 75 సంవత్సరాల ప్రజాస్వామ్య వ్యవస్థలో 56 శాతం జనాభా గల బి.సి లకు రాజకీయ రంగంలో 14 శాతం, ఉద్యోగ రంగంలో 9 శాతం. పారిశ్రామిక రంగంలో ఒక శాతం, ప్రైవేటు రంగంలోని ఉద్యోగాలలో 5 శాతం ప్రాతినిధ్యం లేదంటే చట్ట సభలలో బి.సి లకు జనాభా ప్రకారం వాటా ఇవ్వవలిసిన ఆవశ్యకతను తెలుపుతుందన్నారు మనదేశంలో పీడిత కులాలను ఇంకా అంది వేయడానికి చూస్తున్నారు తప్ప అభివృద్ధి చేయడానికి చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు.

# పోటాపోటీగా సేవా కార్యక్రమాల్లో టీడీపీ, వైసీపీ

**కడప :**

ఫ్యాక్షన్, రాజకీయ రగడతో ఎప్పుడూ వార్తల్లో నిలిచే నియోజకవర్గం కడపు జిల్లా ప్రొద్దుటూరు. నిత్యం ఇక్కడ గొడవలు, రగడలే. ఇప్పుడు మరో వివాదంతో వైసీపీ, టీడీపీ నేతలు కయ్యానికి కాలు దువ్వుతున్నారు. కడప జిల్లా ప్రొద్దుటూరు రాయలసీమలో ముఖ్య వ్యాపార పట్టణమే కాదు.. రాజకీయాలకు కూడా ప్రధానమైన ప్రాంతమే.. రాయలసీమ స్థాయి రాజకీయాలు గతంలో ఇక్కడి నుంచే నడిచాయి. ఇక్కడి నేతల వ్యవహార శైలి, రాజకీయ ఎత్తుగడలు అన్నీ వెరైటీగా కనిపిస్తాయి. సేవ చేసినా.. రాజకీయాలు చేసినా, అది మంచైనా, చెడైనా ఇక్కడి ప్రతి పరిణామం రచ్చ కావాల్సిందే. దానిపై చర్చ జరగాల్సిందే. నాలుగేళ్లుగా ప్రొద్దుటూరు నియోజవకర్గంలో చోటు చేసుకున్న అనేక పరిణామాల్లో, అనేక అంశాల్లో ఇది స్పష్టంగా కనిపిస్తుంది. ప్రొద్దుటూరు ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి మరో వారం పది రోజుల్లో రాజన్న భోజనం పేరుతో ఉచిత అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టబోతున్నట్లు ప్రకటించారు. ఇప్పుడిదే ప్రొద్దుటూరు పాలిటిక్స్‌లో హాట్ టాపిక్‌గా మారింది. రాజన్న భోజనం పేరుతో శాశ్వతంగా నిరుపేదల ఆకలి తీర్చేందుకు ఈ ప్రత్యేక కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నట్లు ఎమ్మెల్యే వివరించారు కూడా. ఇది ఎన్నికల స్టంట్ అనో? సేవ పేరుతో ఓటు బ్యాంకు కోసమో అనో ప్రతిపక్షాలు చేసే విమర్శలను పట్టించుకోనని, మంచి పని చేయాలని సంకల్పించి చేస్తున్నట్లు చెప్పుకొచ్చారు ఎమ్మెల్యే శివప్రసాద్ రెడ్డి. బాల్యంలో అర్థాకలితో గడిపిన రోజులు, ఆనాడు పడ్డ కష్టాలే నేడు ఈ పనికి పూనుకునేలా చేశాయని చెప్పొకొచ్చారు. అవసరమైతే మొబైల్ క్యాంటిన్ ను నిరుపేదల ఆకలి తీర్చేందుకు ఏర్పాటు చేస్తానని వెల్లడించారు.ఇంత వరకు బాగానే ఉంది?ఎమ్మెల్యే రాచమల్లు తాము పెట్టాలనుకుంటున్న అన్నా క్యాంటిన్లకు పోటీగా రాజన్న భోజనం కార్యక్రామం పేరుతో పోటీ అన్నదానం చేస్తున్నారంటూ టిడిపి నేత రమేష్ నాయుడు ఆరోపించడంతో అన్నదాన కార్యక్రమం కాస్త పొలిటికల్ ఈవెంట్‌గా మారిపోయింది. లోకేష్ యువగళం జిల్లా పాదయాత్రలో భాగంగా ప్రొద్దుటూరు నియోజక వర్గంలో అన్నా క్యాంటిన్లను తిరిగి అందుబాటులోకి తీసుకువచ్చి, నిరుపేదలకు ఉచితంగా అన్నదానం చేయాలని ముందే నిర్ణయించుకున్నామని, అయితే తమ ఉచిత అన్నదా కార్యక్రమం తెలుసుకుని.ఎమ్మెల్యే ఇప్పుడు ఇలా రాజన్న భోజనాన్ని ప్రకటించారన్న విమర్శలను ఎక్కుపెట్టారు.ఇదే సందర్భంలో ఎమ్మెల్యేపై ఘాటైన విమర్శలే చేశారు టీడీపీ నేత. గతంలో అన్నా క్యాంటిన్లను మూసివేసి, ఇప్పుడు ఎన్నికల కోసం రాజన్న భోజనం పెడతానని ముందుకు రావడం ఏమిటని ప్రశ్నలు వర్షం కురిపించారు. శాశ్వతంగా అన్నదానం చేస్తానని ప్రకటించిన ఎమ్మెల్యే రాచమల్లు చెప్పిన మాటకు కట్టుబడతారా అని సూటిగా ప్రశ్నించారు. అన్నదాన కార్యక్రమ ప్రకటనలతో అధికార ప్రతి పక్ష పార్టీల మధ్య రాజకీయ వివాదం మొదలైంది. అయితే టిడిపి విమర్శలకు మళ్ళీ కౌంటరిచ్చారు ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి. టిడిపి నేత సీఎం సురేష్ నాయుడు రాజకీయ దురుద్దేశంతో అన్నా క్యాంటిన్లు పెట్టినా ప్రజలకు మేలు జరుగుతుందని కాబట్టి స్వాగతిస్తున్నానని, మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని కోరుకుంటున్నట్లు చెప్పారు. నాలుగేళ్ల కిందట మూతపడిన అన్నా క్యాంటిన్లను ఇంతకాలం ఎందుకు నిర్వహించలేదని ఎమ్మెల్యే ప్రశ్నించారు. అన్నాక్యాంటిన్ల పేరుతో అవినీతి జరుగుతోందని?అందుకే వైసిపి అధికారంలోకి వచ్చాక వాటిని తీసివేసిందని ఎమ్మెల్యే కౌంటర్ ఇచ్చారు.ఎమ్మెల్యే చెప్పినట్లుగా మరో వారం పది రోజుల్లో రాజన్న భోజనం?ఉచిత అన్నదాన కార్యక్రమం మొదలు కాబోతోంది. టిడిపి నేతలు కూడా ఈనెల 23న జిల్లాలోకి వస్తున్న లోకేష్ పాద యాత్రలో అన్నా క్యాంటిన్లను ప్రారభించాలని చూస్తున్నారు. దీంతో ప్రొద్దుటూరు అన్నదాన కార్యక్రమాలతో రాజకీయం వాడివేడిగా సాగనుంది. సేవా కార్యక్రమాల నిర్వహణలో రాజకీయాల కారణంగా వివాదం అవుతుందా.. లేక ఎవరి పని వారు చేసుకుపోతారా అన్నది చూడాలి.

# అధికార బిఆర్ఎస్ లో లుకలుకలు

**హైదరాబాద్ :**

గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని అధికార బిఆర్ఎస్ లో లుకలుకలు పెరుగుతున్నాయని కేడర్ కోడై కూస్తోంది. ఃఖీూ పార్టీ ఎమ్మెల్యేలకు?ఆ పార్టీ కార్పొరేటర్లకు మధ్య గ్యాప్ పూడ్చలేనంతగా వుంటోందన్న చర్చ సాగుతోంది. వివిధ రాజకీయ కారణాలతో ఎమ్మెల్యేలకు కార్పొరేటర్ లకు మధ్య ఎడం చాంతాడంత పెరుగుతోందట. అప్పుడప్పుడు ఆ విబేధాలు బయట పడితే?మరి కొన్ని సందర్భాల్లో లోలోపల కత్తుల దూసుకుంటు న్నారన్న మాటలు వినపడ్తున్నాయి. అసెంబ్లీ ఎన్నికల సమయం దగ్గర పడుతుండడంతో ఫలితాలపై వీరి కోల్డ్ వార్ ఎటువంటి ప్రభావం చూపుతుందన్న టెన్షన్ పైనా అటెన్షన్ మొదలైంది.గ్రేటర్ హైదరాబాద్ లో కొన్ని చోట్ల సయోధ్య ఉన్నా?మరికొన్ని చోట్ల రాజకీయ విభేదాలు ఎప్పటి కప్పుడు ఏదో ఒక రూపంలో బయట పడుతున్నాయి. జూబ్లీ హిల్స్ , అంబర్ పేట, ఉప్పల్, ఖైరతాబాద్ ,శేర్లింగంపల్లి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గాల్లో గొడవలు తారాస్థాయికి చేరుతున్నాయని అధిష్టానానికి సైతం రిపోర్ట్ లు పోతున్నాయట. జూబ్లీహిల్స్, ఉప్పల్, అంబర్ పేట నియోజక వర్గాల్లో ఎమ్మెల్యే వర్సెస్ కార్పొరేటర్ అనేది అందరికీ తెలిసిన విషయమే అని పార్టీ వర్గాల్లో విస్తృత ప్రచారంలో ఉంది. జూబ్లీ హిల్స్ నియోజక వర్గంలో ఎమ్మెల్యే గోపీనాథ్ కార్పొరేటర్ బాబా ఫసియుద్దీన్, అంబర్ పేట నియోజక వర్గంలో కాలేరు వెంకటేష్ కు?గోల్నాక కార్పొరేటర్ కు?..ఉప్పల్ లో ఓఎం సుభాష్ రెడ్డికి చర్లపల్లి కార్పొరేటర్ బొంతు శ్రీదేవికి మధ్య పచ్చ గడ్డి వేసినా, వెయ్యకున్నా ఎప్పటికప్పుడు భగ్గుమంటోంది.హైదరాబాద్ ఏ పార్టీకైనా అత్యంత కీలకం. అసెంబ్లీ ఎన్నికల్లో గ్రేటర్ హైదరాబాద్ లో ఎక్కువ స్థానాలు గెల్చుకునే పార్టీకే అధికార పగ్గాలు. కార్పొరేటర్లు, ఎమ్మెల్యేల మధ్య సయోధ్య వుంటేనే, ఫలితాలు ఆశాజనకం. కానీ గ్రేటర్ పరిధిలోని పార్టీ నేతల్లో రోజుకో రచ్చ బయటపడితే, మొదటికే మోసమని పార్టీ నేతలంటున్నారు. అందుకే వీలైనంత త్వరగా ఎమ్మెల్యేలు, కార్పొరేటర్ల మధ్య గ్యాప్ ను తగ్గించాలని పార్టీ పెద్దలు కూడా ఆలోచిస్తున్నారు. చూడాలి, పార్టీ నాయ కుల ప్రయత్నాలు ఏ మేరకు ఫలితమిస్తాయో?

# బజరంగ్ బలి' నినాదాలతో హోరెత్తిన ఏఐసీసీ కార్యాలయం

**న్యూఢిల్లీ :**

కర్ణాటక ఎన్నికల్లో ఆధిక్యతల పరంగా కాంగ్రెస్ పార్టీ మెజారిటీ మార్క్ చేరుకోవడంతో ఢిల్లీలోని కాంగ్రెస్ ప్రధాన కార్యాలయంలో సంబరాలు వెల్లువెత్తాయి. కార్యకర్తలు టపాసులు పేలుస్తూ, బాణసంచా కాలుస్తూ సందడి చేయగా, పలువురు కార్యకర్తలు హనుమంతుడి వేషధారణలతో 'బజ్‌రంగ్ బలీ' నినాదాలు చేశారు."బజ్‌రంగ్ బలి.. కాంగ్రెస్‌తో ఉన్నారు. బీజేపీకి ఆయన జరిమానా వేశారు" అని హనుమాన్ వేషధారణలో ఉన్న ఒక కార్యకర్త కమలం పార్టీపై విసుర్లు విసిరారు.కులం, మతం ఆధారంగా మతాల మధ్య చిచ్చుపెట్టి, విద్వేషాలు రగిలిస్తే బజ్‌రంగ్ దళ్, పీఎఫ్‌ఐ వంటి సంస్థలు, వ్యక్తులపై నిషేధం విధిస్తామని కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పడం వివాదాస్పదమైంది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో సహా బీజేపీ కేంద్ర, రాష్ట్ర స్థాయి నాయకులంతా కాంగ్రెస్‌పై విమర్శలు గుప్పించారు. బజ్‌రంగ్ దళ్ అంశాన్ని ఎన్నికల ప్రచార అంశంగా బీజేపీ చేసుకున్నప్పటికీ, కర్ణాటక సమస్యలను, ప్రధానంగా ప్రభుత్వ అవినీతిని ప్రధానంగా ప్రస్తావించడం ద్వారా కాంగ్రెస్ పగడ్బందీగా ప్రచారం సాగించింది.

**ఈసీ డేటా..**

కాగా, కర్ణాకట ఎన్నికల ఫలితాలకు సంబంధించి మధ్యాహ్నం 12 గంటల వరకు ఉన్న డేటాను ఎన్నికల సంఘం విడుదల చేసింది. కాంగ్రెస్ 121 నియోజకవర్గాల్లో, బీజేపీ 72 చోట్ల, జేడీఎస్ 24 చోట్ల, స్వతంత్రులు 2 స్థానాల్లో, ఇతరులు మరో 2 చోట్ల ఆధిక్యంలో ఉన్నారని ఈసీ వెబ్‌సైట్ డేటా పేర్కొంది. ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్ పార్టీకి స్పష్టమైన మెజారిటీ ఖాయమని తేలిపోయింది.

# డిగ్రీ కోర్సులకు పెరుగుతున్న డిమాండ్

**హైదరాబాద్ :**

తెలంగాణలోని డిగ్రీ కళాశాలల్లో ఈ విద్యాసంవత్సరం నుంచి కొత్తగా బీఎస్సీ ఆనర్స్ కోర్సు అందుబాటులోకి రానుంది. 2023–24 విద్యాసంవత్సరం నుంచే 11 ప్రభుత్వ డిగ్రీ కళాశాలలతో పాటు మరికొన్ని ప్రైవేట్ డిగ్రీ కాలేజీల్లో ఆనర్స్ కోర్సును ప్రవేశపెట్టాలని రాష్ట్ర ఉన్నత విద్యామండలి నిర్ణయించింది. ఈ కోర్సులో ప్రవేశాలు పొందిన విద్యార్థులు మూడేళ్ల తర్వాత కూడా ఆపేయవచ్చు.మూడేళ్ల తర్వాత నిలిపివేసిన విద్యార్థులకు బీఎస్సీ కంప్యూటర్ సైన్స్ డిగ్రీ ఇస్తారు. నాలుగేళ్లు పూర్తి చేసిన వారికి మాత్రం బీఎస్సీ కంప్యూటర్ సైన్స్ ఆనర్స్ డిగ్రీ ఇస్తారు. రెండేళ్ల క్రితం తొలిసారిగా పొలిటికల్ సైన్స్, ఆర్థికశాస్త్రంలో బీఏ ఆనర్స్ కోర్సును ప్రవేశపెట్టారు. నిజాం కళాశాల, కోఠి మహిళా కళాశాల, బేగంపేట మహిళా, సిటీ కళాశాలల్లో ఈ కోర్సు అందుబాటులో ఉంది. తాజాగా బీఎస్సీ కంప్యూటర్ సైన్స్‌కు కూడా ఆనర్స్‌ను విస్తరించారు. విద్యార్థులను డిగ్రీ కోర్సుల వైపు మళ్లించేందుకు దేశవ్యాప్తంగా కసరత్తు జరుగుతోంది. ఇందులోభాగంగా కొత్త కొత్త ప్రయోగాలు చేస్తున్నారు. మార్కెట్ అవసరాలకు అనువైన కోర్సులను తెస్తున్నారు. ఈ ఏడాది ఇంటర్మీడియెట్ 2.95 లక్షల మంది పాసయ్యారు. రాష్ట్రంలో 1.10 లక్షల ఇంజనీరింగ్ సీట్లుండగా, వీటిలో ఏటా 90 వేల మంది వరకు చేరుతున్నారు.మిగతా వాళ్లంతా డిగ్రీ వైపే మొగ్గు చూపుతున్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకునే నాలుగేళ్ల డిగ్రీ కోర్సులు, ఇంజనీరింగ్‌తో సమానమైన కంప్యూటర్ సైన్స్, డేటాసైన్స్ కోర్సులను ఉన్నత విద్యామండలి తెస్తోంది. ఈ ఏడాది నుంచి 11 డిగ్రీ కాలేజీల్లో కంప్యూటర్ సైన్స్‌ను ఆనర్స్ కోర్సుగా అందిస్తున్నారు. అయితే ఈ ప్రయత్నాలు ఏమేరకు ఫలితాలిస్తాయన్నది వేచి చూడాలని, ఇది అనేక అంశాలపై ఆధారపడి ఉందని అధికారులు చెబుతున్నారు. రాష్ట్రంలో మొత్తం 1,073 డిగ్రీ కాలేజీలుండగా, 4,68,880 సీట్లు అందుబాటులో ఉన్నాయి. ఏటా వీటిలో సగం కూడా భర్తీ అవ్వడం లేదు. దీంతో గత ఏడాది 3,86,544కు సీట్లను కుదించారు. అయినా భర్తీ అయినవి 2,12,818 మాత్రమే. ఈ నేపథ్యంలో అధికారులు ఈసారి మరో 82,336 సీట్లకు కోత పెట్టారు. కొత్త కోర్సులు పెట్టుకుంటే తప్ప సీట్లకు అనుమతించలేమని ఉన్నత విద్యామండలి స్పష్టం చేసింది. కంప్యూటర్ సైన్స్, బీకాం కంప్యూటర్స్, డేటా సైన్స్ వంటి కోర్సులు కేవలం ప్రభుత్వ డిగ్రీ కాలేజీల్లోనే ఎక్కువగా పెడుతున్నారు.హైదరాబాద్ వంటి నగర ప్రాంతాల్లో ఉండే కాలేజీలు కొత్త కోర్సులను పెడుతున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో కాలేజీలు మాత్రం దీన్ని సాహసంగానే భావిస్తున్నాయి. కంప్యూటర్ కోర్సులు తెచ్చినా, అత్యధిక వేతనాలిచ్చి ఫ్యాకల్టీ సమకూర్చడం, మౌలిక వసతులు ఏర్పాటు చేయడం కష్టమనే ధోరణితో ఉన్నాయి. దీంతో గ్రామీణ ప్రాంతాల్లో కాలేజీల్లోని సీట్లు మిగిలిపోతున్నాయి. విద్యార్థులు కూడా ఇంటర్ తర్వాత రాజధాని బాట పడుతున్నారు. డిగ్రీతోపాటు ఉపాధి లభించే కొన్ని సాఫ్ట్‌వేర్ కోర్సులు నేర్చుకోవచ్చనే యోచనతో ఉన్నారు.

సెంటర్ ఫర్ ఎకనమిక్ అండ్ సోషల్ స్టడీస్ (సెస్) అధ్యయనం ప్రకారం రాష్ట్రంలో పేద, మధ్య తరగతి విద్యార్థులు చాలా వరకూ డిగ్రీ తర్వాత ఏదో ఒక ఉపాధిని ఎంచుకుంటున్నారు. కరోనా తర్వాత ఈ పరిస్థితి స్పష్టంగా కన్పిస్తోంది.

ఇంజనీరింగ్‌లో సాఫ్ట్‌వేర్ రంగంలో సులభంగా స్థిరపడొచ్చని విద్యార్థులు భావిస్తున్నారు. దీంతో సీఎస్ఈ, ఇతర కంప్యూటర్ సైన్స్ కోర్సుల వైపు వెళు _న్నారు. గత ఐదేళ్లలో 90 శాతం విద్యార్థుల కౌన్సెలింగ్ ఆప్షన్లు ఈవిధంగానే ఉన్నాయి.

డిగ్రీలో కామర్స్ వైపు ఎక్కువ ఆసక్తి చూపిస్తున్నారు. అకౌంటింగ్‌తోపాటు, కంప్యూటర్ కోర్సులూ దీనికి అనుసంధానమై ఉన్నాయి. దీంతో ప్రైవేటు సెక్టార్‌లో డిగ్రీ తర్వాత స్థిరపడే వీలుందని భావిస్తున్నారు. గత ఏడాది దోస్త్‌లో కూడా 37 శాతం మంది విద్యార్థులు కామర్స్‌ను ఎంచుకున్నారు.

లైఫ్ సైన్స్‌కూ ఓ మోస్తరు డిమాండ్ పెరుగుతోంది. కార్పొరేట్ సెక్టార్‌లో ఉపాధికి అవకాశాలున్నాయని విద్యార్థులు అంచనా వేస్తున్నారు. దీంతో 19 శాతం మంది లైఫ్ సైన్స్‌ను ఎంచుకుంటున్నారు. తర్వాత స్థానాల్లో ఆర్ట్స్, ఫిజికల్ సైన్స్ కోర్సులున్నాయి.

# కేసీఆర్ ఒక హంతకుడు ఒకేరోజు ముగ్గురిని పొట్టన పెట్టుకున్నాడు

**హైదరాబాద్ :**



సీఎం కేసీఆర్ ఒక హంతకుడని.. ఒకేరోజు ముగ్గురిని పొట్టన పెట్టుకున్నాడని వైఎస్ఆర్‌టీపీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల పేర్కొన్నారు. డిగ్రీ చదివి నాలుగేళ్లయినా ఉద్యోగం రాక శివకుమార్ ఉరి వేసుకున్నాడన్నారు. 20 రోజులైనా వడ్లకు కాంటాలు వేయక రైతు యల్లయ్య గుండె ఆగిందన్నారు. 15రోజులుగా సమ్మె చేస్తున్నా.. సర్కారు స్పందించక జీపీ కార్యదర్శి సోనీ తనువు చాలించిందని షర్మిల పేర్కొన్నారు. తెలంగాణ బిడ్డల ప్రాణాలు తీసుకుంటున్నా.. కేసీఆర్ దొరకు దున్నపోతు మీద వాన పడ్డట్టే ఉందన్నారు. కొలువులు లేక పుట్టెడు దు:ఖంతో యువత ఉందన్నారు.వడ్లు కొనక కన్నీటి వ్యధతో రైతులున్నారని షర్మిల పేర్కొన్నారు. "ఉద్యోగ భరోసా లేక మనస్తాపంతో కార్యదర్శులు.. చచ్చిపోతున్నా కనికరించవా కేసీఆర్? ఇంకెంతమంది ఉసురు తీసుకుంటావ్? నీ కుటుంబానికి పదవులు కావాలె! మా బిడ్డలకు ఉద్యోగాలు వద్దా? నీ కుటుంబం ఆస్తులు సంపాదించుకోవాలె! మా రైతులు అప్పులు తీర్చుకోవద్దా? నీ కుటుంబం కోట్లకు పడగలెత్తాలె! మా బిడ్డలు పాడె ఎక్కాల్నా? ఇంకా నువ్ ఎందుకు బతికున్నట్టు కేసీఆర్? బంగారు తెలంగాణ పేరుతో ఆత్మహత్యల తెలంగాణగా మార్చావు కదా?" అని వైఎస్ షర్మిల పేర్కొన్నారు.

# జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులరైజ్ చేయాలి

**పంచాయతీ కార్యదర్శులు అధైర్యపడొద్దు...**

**ఆత్మహత్యలు చేసుకోవద్దు...**

**చనిపోయిన కార్యదర్శి కుటుంబానికి**

**రూ.కోటి నష్ట పరిహారం ఇవ్వాలని డిమాండ్**

**జేపిఎస్ ల సమ్మెకు పంచాయితీ రాజ్ ఛాంబర్**

**జిల్లా అధ్యక్షురాలు తాటిపర్తి శోభారాణి**

**సంఘీభావం**

**జగిత్యాల,**



జూనియర్ పంచాయతీ కార్యదర్శులను జిల్లా స్థాయి క్యాడర్ పోస్టని ప్రభుత్వ ఉత్తర్వుల్లో పేర్కొని మళ్ళీ క్యాడర్ నిర్ణయించలేదని రాష్ట్ర ప్రభుత్వం సాకు చెప్పడం విడ్డురంగా ఉందని వెంటనే రెగ్యులరైజ్ చేయాలని జగిత్యాల జిల్లా పంచాయతీ రాజ్ ఛాంబర్ అధ్యక్షురాలు, పెగడపల్లి మండలం బతికేపల్లి సర్పంచ్ తాటిపర్తి శోభారాణి డిమాండ్ చేశారు.రాజ్యాంగ నిబంధనల అనుగుణంగా నియామకం పొందిన జూనియర్ పంచాయతీ కార్యదర్శులను మూడేళ్లలో రెగ్యులరైజ్ చేయాల్సి ఉన్నానాలుగేళ్లు గడిచిన అలా చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం నిబంధనలను ఉల్లాంఘించి బెదిరింపులకు గురిచేస్తుందని శోభారాణి ఆరోపించారు.పంచాయతీ కార్యదర్శుల న్యాయమైన హక్కుల సాధనలో తోడుగా నిలుస్తామని భరోసా ఇచ్చారు.జగిత్యాల జిల్లా కలెక్టరేట్ వద్ద పంచాయతీ కార్యదర్శులు చేస్తున్న సమ్మెకు తాటిపర్తి శోభారాణి, కాంగ్రెస్ పార్టీ ధర్మపురి నియోజకవర్గం నాయకులు గజ్జెల స్వామిలు శనివారం సంఘీభావం ప్రకటించారు.ఈసందర్బంగా శోభారాణి మాట్లాడుతూ జూనియర్ పంచాయతీ కార్యదర్శులు అధైర్యపడి ఆత్మహత్యలకు పాల్పడవద్దని కోరారు.వరంగల్ జిల్లాకు చెందిన పంచాయతీ కార్యదర్శి సోని ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలతోనే ఆత్మహత్య చేసుకుందని, దీనికి ప్రభుత్వం బాధ్యత వహించి కోటి రూపాయల నష్టపరిహారంతో పాటు ఆమే కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా కార్యదర్శులను నియమిస్తామనే ఆలోచన విరమించుకోవాలని జేపిఎస్ లను క్రమంబద్ధికరించాలని డిమాండ్ చేశారు.కార్యదర్శుల సమ్మెతో గ్రామపంచాయితీల్లో పనులు స్థంభించిపోయాయని, సమస్యలు పేరుకుపోయాయన్నారు.కరోనా కష్ట కాలంలో గ్రామాల్లో ప్రజలకు అండగా ఉంటూ, పారిశుధ్య నిర్వహణ చేపట్టి, వ్యాధుల కట్టడికి మాతో పాటు పంచాయితీ కార్యదర్శులు కృషిచేశారని గుర్తుచేశారు.గ్రామ స్థాయిలో పంచాయతీ కార్యదర్శులు హరిత హారం,వైకుంఠ దామాలు,పల్లె ప్రగతి, క్రీడా మైదానాలు, ఇంకుడు గుంతలు, తాగునీరు అందిస్తూ, గ్రామాలను అభివృద్ధి చేయడంతో జాతీయ స్థాయిలో రాష్ట్రానికి 79 అవార్డులు సాధించి పెట్టారని, అందుకు కార్యదర్శులను అభినందించాల్సింది పోయి ప్రభుత్వం ఉద్యోగాలను ఊడదిస్తామని బెదిరించడాన్ని ఆమే తప్పుపట్టారు. ప్రభుత్వం గ్రామస్థాయిలో పనిచేసే ఉద్యోగులపై కక్ష సాధింపు ఏమిటని ఆమే ప్రశ్నించారు.ఇకనైనా రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీ కార్యదర్శుల న్యాయమైన కోరికలు తీర్చి, తప్పును సరిదిద్దుకోవాలని హితవు పలికారు. సమస్య పరిష్కారం అయ్యేవరకు పంచాయతీ కార్యదర్శులకు అండగా ఉంటామని శోభారాణి భరోసా ఇచ్చారు.పంచాయతీ కార్యదర్శి సోని మృతి పట్ల రెండు నిముషాలు మౌనం పాటించారు.ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపిపి గంద్ర వెంకట్ రావు,ముదిరాజ్ మహాసభ ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు అయితవేని కొమురయ్య, గొల్లపల్లి సంతోష్ జూనియర్ పంచాయతీ కార్యదర్శులు రామకృష్ణ, చందన, రాజు, శిరీష,స్వప్న, వంశీ,రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# మాజేరు మృతులకు పరిహారం ఎప్పుడిస్తావ్ జగన్

**అధికారంలోకి వచ్చాక వారంలో చెక్కులు**

**ఇంటికి పంపిస్తానన్నావ్..**

**ప్రజలను రెచ్చగొట్టి ఓట్లు**

**వేయించుకోవటమే జగన్ నైజం..**

**ప్రజలను అడుగడుగునా దగా..మోసం**

**చేసిన జగన్**

**మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్**

**విజయవాడ**



చల్లపల్లి మండలం మాజేరులో జ్వరాల కారణంగా చనిపోయిన మృతులకు పరిహారం ఎప్పుడిస్తారని ముఖ్యమంత్రి జగన్ ను మాజీ ఉపసభాపతి మండలి బుద్ధ ప్రసాద్ ప్రశ్నించారు.

అవనిగడ్డలో మీడియాతో ఆయన మాట్లాడుతూ మాజేరు మృతులకు మద్ధతుగా మచిలీపట్నంలో ఆందోళన చేసినప్పుడు చంద్రబాబు ప్రభుత్వం బాధితులను ఆదుకోదని విమర్శలు చేసి..అధికారంలోకి వచ్చేది వైసీపీ ప్రభుత్వమే వారంలో పరిహారం ఇస్తానని ఇచ్చిన హామీ ఏమైందని ప్రశ్నించారు. వారంలో పరిహారం ఇస్తానని నాలుగేళ్లు అయినా పరిహారం ఇవ్వలేదేమన్నారు. పరిహారం కోసం గ్రామస్థులు ఎమ్మెల్యేని అడిగితే విసుక్కున్నారనీ..సీఎం కార్యాలయం చుట్టూ తిరిగామనీ..సజ్జలనూ కలిసినా పట్టించుకోలేదని తనతో చెప్పారని తెలిపారు. మాట తప్పని..మడమ తిప్పని వారైతే పరిహారం ఇచ్చేవారని చెప్పారు. ప్రజలను జగన్ ఏవిధంగా మోసం చేశారో..నమ్మకంగా ప్రజలు ఎలా ఓట్లు వేశారో అనేందుకు ఈ ఉదంతం నిరూపణ అవుతుందన్నారు. చీము..నెత్తురు ఉన్నవారు అయితే మాజేరు వాసులకు పరిహారం అందించాలని బుద్ధప్రసాద్ డిమాండ్ చేశారు

ప్రజాతపన
prajathapana.com

## 15 జూన్ 1 నుంచి క్యాంపెయిన్

**ముంబై :**
ఎవరూ క్లెయిమ్ చేసుకోని బ్యాంక్ డిపాజిట్ల విషయంలో ఆర్బీఐ కీలక నిర్ణయం తీసుకొన్నది. 100 రోజుల పాటు ప్రత్యేక ప్రచారం నిర్వహిస్తామని శుక్రవారం వెల్లడించింది. అధికారులు అన్ని జిల్లాల్లోని ప్రతి బ్యాంకులో టాప్ 100 క్లెయిమ్ కాని(అన్ క్లెయిమ్డ్) డిపాజిట్లను గుర్తించి, వాటిని పరిష్కరించే పని చేపడుతారని ఆర్బీఐ పేర్కొన్నది. ఈ ప్రత్యేక డ్రైవ్ ఈ ఏడాది జూన్ 1 నుంచి అమలవుతుందని తెలిపింది. సేవింగ్స్ లేదా కరెంట్ ఖాతాను 10 ఏండ్ల పాటు నిర్వహించకున్నా లేదా మెచ్యూరిటీ అయినప్పటికీ, టర్మ్ డిపాజిట్లను 10 ఏండ్ల పాటు క్లెయిమ్ చేసుకోకున్నా.. వాటిని అన్‌క్లెయిమ్డ్ డిపాజిట్లుగా పేర్కొంటారు. హక్కుదారులు క్లెయిమ్ చేసుకోకుంటే అన్‌క్లెయిమ్డ్ డిపాజిట్లను డీఈఏకు బదిలీ చేస్తారు.

## 18 నెలల కనిష్టానికి రిటైల్ ద్రవ్యోల్బణం

**ముంబై :**
ఏప్రిల్ నెలలో భారతదేశ రిటైల్ ద్రవ్యోల్బణం తగ్గినట్లు, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా(ఆర్బీఐ) కంఫర్ట్ జోన్ లోనే వరసగా రెండో నెల కొనసాగినట్లు నేషనల్ స్టాటిస్టిక్ ఆఫీస్(ఎన్ఎస్ఓ) విడుదల చేసిన డేటాలో వెల్లడించింది. వినియోగదారుల ధర సూచి ఆధారంగా (సీపీఐ) ద్రవ్యోల్బణం 18 నెలల కనిష్ట స్థాయికి చేరుకుంది. ఏప్రిల్ నెలలో 4.7 శాతంగా ఉంది. రిటైల్ ద్రవ్యోల్బణం మార్చి నెలలో 5.66 శాతంగా ఉంటే ఇది ఏప్రిల్ లో 4.7 శాతానికి చేరినట్లు గణాంకాలు వెల్లడించాయి. నవంబర్ 2021 నుంచి పోలిస్తే తొలిసారిగా 5 శాతాని కన్నా దిగువకు ద్రవ్యోల్బణం చేరిందిఆహార ధరలు తగ్గుదల కారణంగా ఏప్రిల్‌లో రిటైల్ ద్రవ్యోల్బణం గణనీయంగా తగ్గింది. ఆహార ధరల ద్రవ్యోల్బణం మార్చిలో 4.79 శాతం నుంచి 3.84 శాతానికి పడిపోయింది. ఏప్రిల్‌లో గ్రామీణ ద్రవ్యోల్బణం 4.68 శాతంగా ఉండగా, పట్టణ ద్రవ్యోల్బణం 4.85 శాతంగా ఉందని డేటా వెల్లడించింది. వరసగా వడ్డీరేట్ల పెంపు తర్వాత గత సమీక్షలో వడ్డీరేట్లను రిజర్వ్ బ్యాంక్ అలాగే ఉంచింది. ప్రస్తుతం ద్రవ్యోల్బణం తగ్గుదల ఆర్బీఐకి ఉపశమనం కలిగించింది. చాలా మంది ఆర్థికవేత్తలు అంచనాలకు అనుగుణంగానే ద్రవ్యోల్బణం దిగివచ్చింది. వివిధ రంగాల వృద్ధిరేటను చూపే పారిశ్రామికోత్పత్తి వృద్ధిరేటు కూడా మార్చిలో 1.1 శాతానికి పెరిగింది. 1,114 పట్టణ మార్కెట్లు, 1,181 గ్రామాల నుండి ధరల డేటాను సేకరించినట్లు ప్రభుత్వం ఒక ప్రకటనలో తెలిపింది. ఆహారం, ఇంధన ధరలు ద్రవ్యోల్బణం తగ్గుదలకు దోహదపడ్డాయి. ఏప్రిల్ 2022లో ద్రవ్యోల్బణం 7.8 శాతంగా ఉంది. ఇది ఆర్బీఐ సేఫ్ జోన్ 6 శాతంతో పోలిస్తే చాలా ఎక్కువ.

## లారీని ఢీకొన్న డీసీఎం..ఇద్దరు మృతి

**సంగారెడ్డి**
సంగారెడ్డి జిల్లా పటాన్ చేరు మండలం రుద్రారం గ్రామ సమీపంలోని ప్యాలెస్ హోటల్ వద్ద శుక్రవారం అర్ధరాత్రి జాతీయ రహదారి పై అగి వున్న లారీ ని డీసీఎం ఢీ కొన్న ఘటనలో ఇద్దరు మృతి చెందింది. మృతులు సంగన్న గారి కిష్టయ్య, ఏర్పుల రాములమ్మ. ప్రమాదంలో మరో ఐదుగురికి తీవ్రగాయాలు అయ్యాయి. వారి పరిస్థితి విషమంగా వుంది. మరో 35 మందికి గాయాలు అయ్యాయి. క్షతగాత్రులను సంగారెడ్డి ఆసుపత్రికి తరలించారు. తాగిన మైకంలో డ్రైవర్ అజాగ్రత్త ప్రమాదానికి కారణమని సమాచారం.
బాధితులంతా డిసిఎం లో రిసెప్షన్ విందు కు హాజరై తిరుగు ప్రయాణం లో రోడ్డు ప్రమాదం జరిగింది. వాహనంలో వున్న వధువరులకు కుడా గాయాలయ్యాయి. వీరంతా చిట్కుల్ గ్గ్రామంలో వివాహానికి వచ్చారు.

## బయటకు పోయేముందు చెప్పండి

**కాకినాడ**
తుని పట్టణ సిఐ ఎం. నాగదుర్గారావు విలేకరుల సమావేశం ఏర్పాటు చెయ్యడం జరిగింది ఇందులో భాగంగా అయన మాట్లాడుతూ వేసవికాల సెలవుల కారణంగా ప్రజలు ప్రయానాలు చేస్తుంటారని వివాహాలు ఇతరితరా కార్య కలపాలపాలకు వెళ్ళినప్పుడు ఇళ్లను తాళాలు వేసికొని వెళు తుంటారని అటువంటి సమయాల్లో ఎటువంటి దొంగతనాలు అవ్వాంచనీయ సంఘటనలు జరగకుండా ముందు జాగ్రత్త చర్యగా ప్రజలు మేము ప్రవేశ పెట్టిన ఎల్హెచ్ఎంఎస్ కెమెరాలు ప్రజలు ఉపయోగించు కోవాలని ప్రయాణాలు చేసే ముందుగా పోలీస్ స్టేషన్ నందు తెలియ పరిస్తే మేము ఎల్హెచ్ఎంఎస్ కెమెరాలను బిగించి తగు చర్యలు తీసుకుంటామని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి అని వివరించడం జరిగింది అదేవిదంగా రాంగ్ రూట్ ప్రయాణం చెయ్యడం వలన ప్రయాణలు చేయడం వలన ఎన్నో ప్రమాధాలు జరిగి ప్రాణ నష్టం జరుగుతుందని దయచేసి ప్రజలు సహకరించాలని అన్నారు.

## శుద్ధతిరుమల ప్రారంభించిన మాజీ సీజేఐ

**తిరుపతి**



శుద్ధ తిరుమల సుందర తిరుమల కార్యక్రమం లో భాగంగా తిరుపతి అలిపిరి నుండి చెత్తను శుభ్రపరిచే కార్యక్రమాన్ని సుప్రీం కోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తిగారు జస్టిస్ ఎన్వీ రమణ శనివారం ఉదయం జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ కే.వెంకట రమణా రెడ్డి.,జేసీ డికె.బాలాజీ .,డి ఆర్ ఒ యం .శ్రీనివాసరావు తదితర జిల్లా అధికారులు హజరయ్యారు

# పవన్ ప్రకటనలతో వైసీపీలో కలవరం

**విజయవాడ :**

తెలుగుదేశం , బీజేపీతో కలిసి ఎన్నికల్లో పోటీ చేస్తామని జనసేన చీఫ్ పవన్ కల్యాణ్ ప్రకటించడంపై వైఎస్ఆర్‌సీపీ నేతలు ఘాటు విమర్శలు చేస్తున్నారు. ముఖ్యంగా కాపు సామాజికవర్గ నేతలు, మంత్రులు ఎదురుదాడికి దిగుతున్నారు. పవన్ కల్యాణ్‌పై తీవ్ర వ్యాఖ్యలు చేస్తున్నారు. పవన్ కల్యాణ్ కూడా తన ప్రసంగంలో ఇదే చెప్పారు. తాను ఏదైనా మాట్టాడగానే బుడతల్ని రంగంలోకి దించుతారని.. వారికి ఎందుకు సీఎం పదవి ఇవ్వరని ప్రశ్నించారు. అయితే అయనపై వైసీపీ కాపు సామాజికవర్గ నేతల దాడి మాత్రం లేదు. అంబటి రాంబాబు, పేర్ని నాని, గుడివాడ అమర్నాథ్ ఇలా వరుసగా ఒకరి తర్వాత ఒకరు విమర్శలు చేస్తూనే ఉన్నారు. వైసీపీ ఎందుకు ఇంత కంగారు పడుతోంది పవన్ కల్యాణ్‌పై ఆయన సామాజిక వర్గానికి చెందిన నేతలతోనే విమర్శలు చేయించడానికి ప్రత్యేకమైన స్ట్రాటజీ ఉందని భావిస్తున్నారు. పవన్ కల్యాణ్ కు ఉన్న అత్యధిక ఓటు బ్యాంక్ కాపు సామాజికవర్గానిదేనని చెబుతున్నారు. గత ఎన్నికల్లో ఆ వర్గం పూర్తిగా వైసీపీకి అనుకూలంగా నిలబడటం వల్లనే భారీ మెజార్టీ వచ్చిందని ఆ పార్టీ నేతలు నమ్ముతున్నారు. ఈ సారి పవన్ కల్యాణ్‌క ఆ వర్గం ఓట్లు వేస్తే వైఎస్ఆర్‌సీపీ తీవ్రంగా నష్టపోతుందని అందుకే కాపు వర్గంలో ఆయన ఒక్కరే కాదని..తాము కూడా నేతలమేనని చెప్పడానికి వారు ప్రయత్నిస్తున్నారని అంటున్నారు. కాపు సామాజికవర్గాన్ని ఏకపక్షంగా జనసేన వైపు పోకుండా చూసే ప్లాన్ లోనే ఎదురుదాడి చేస్తున్నట్లుగా భావిస్తున్నారు. గత ఎన్నికల్లో జనసేన పార్టీ ఒంటరిగా పోటీ చేసింది. అప్పట్లో ఆ పార్టీకి కాపు వర్గం అండగా నిలబడలేదు. చాలా తక్కువ ఓట్లు వచ్చాయి. ఆరు శాతం ఓట్లు మాత్రమే వచ్చాయి. దీనికి కారణం ఆయన బీఎస్పీతో కలిసి పోటీ చేయడమే కారణమని భావిస్తున్నారు. గెలిచే అవకాశం లేదు కాబట్టి ఓటు వృధా పోతుందన్న ఉద్దేశంతో ఎక్కువ మంది జనసేన అభిమానులు కూడా ఓట్లు వేయలేదని విశ్లేషకులు అంచనా వేశారు. ఈ సారి పవన్ కల్యాణ్.. టీడీపీతో జత కట్టాలని నిర్ణయించుకున్నారు. కూటమి గెలిస్తే..జనసేన పార్టీకి ఖచ్చితంగా అధికారంలో భాగం లభిస్తుంది. కాపు వర్గం కోరుకునే అధికారం లభిస్తుందన్న కారణంగా వారి ఓటు బ్యాంక్ జనసేన వైపు కన్సాలిడేట్ అవుతుందన్న అభిప్రాయం వినిపిస్తోంది. అదే వైఎస్ఆర్ సీపీకి ఆందోళన కలిగిస్తోందని అంచనా వేస్తున్నారు. అయితే రాజకీయ విమర్శలు వేరు.. వ్యక్తిగత విమర్శలు వేరు. వైసీపీ నాయకులు రాజకయ విమర్శలను.. వ్యక్తిగత విమర్శలను కలిపేశారు. ఇంకా చెప్పాలంటే కేవలం వ్యక్తిగత విమర్శలే చేస్తున్నారు. అవి కూడా పవన్ కల్యాణ్ ను కించ పరిచేలా ఉంటున్నాయి. ఆయన వ్యక్తిగత జీవితం దగ్గర్నుంచి అన్నీ మాట్లాడు తున్నారు. ఇది కూడా వైఎస్ఆర్ సీపీ నేతలపై ప్రజల్లో వ్యతిరేకత పెరగ డానికి మరో కారణం అవుతోందని చెబుతున్నారు. కారణం ఏదైనా టీడీపీ, జనసేన పొత్తులు పెట్టుకోకూడదని చాలా తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు వైసీపీ నేతలు. దమ్ముంటే ఒంటరిగా రమ్మని సవాల్ చేసు న్నారు. కానీ తాము చేయాలనుకున్నదే చేస్తామని..మీరు చెప్పింది కాదని అంటు న్నారు. మొత్తంగా టార్గెట్ పవన్ కాన్సెప్ట్ ను వైసీపీ మరింత ముందుకు తీసుకెళ్లే అవకాశం ఉంది.

# ప్రాణాలు తీస్తున్న వివాహేతర బంధాలు

**కాకినాడ :**

పెళ్లయ్యి పిల్లలున్నా వేరే యువతులతో నెరపుతున్న అక్రమ సంబంధాలు చివరకు ప్రాణాలమీదకు తెస్తున్నాయి.. పెళ్లయ్యిందని తెలిసినా వివాహేతర సంబంధం పెట్టుకుని సర్వం పోగొట్టుకుని పగతో రగిలిపోతున్నారు కొందరు యువతులు.. సోషల్ మీడియా వేదికగా పరిచయాలు, లేదా అనుకోకుండా వచ్చిన ఫోన్లు ఇలా ఎలాగోలా పరిచయాలు పెంచుకుని అక్రమ సంబంధాలు నెరపి చివరకు కక్షలతో రగిలిపోతూ వారి జీవితాలను నాశనం చేసుకుంటున్నారు.. వారిని నమ్ముకున్న వారిని అంధకారంలోకి నెడుతున్నారు.. సరిగ్గా ఇటువంటి ఘటనే తూర్పుగోదావరి జిల్లాలోని గోకవరంలో చోటుచేసుకుంది.. ఇంటి డాబాపై నిద్రిస్తుండగా ఓ యువతి, యువకుడు కలిసి వచ్చి వెంట తెచ్చుకున్న కర్రతో దాడిచేసి ఆపై కత్తిపీటతో శరీరంపై తీవ్ర గాయాలు చేసి పీక కోశారు. వెంటనే అక్కడినుంచి పరారయ్యారు.. హతుని హాహాకారాలు విన్న తల్లి, ఇరుగు పొరుగువారు 108లో ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతిచెందాడు. గోకవరం గ్రామానికి చెందిన ఒమ్మి నాగశేషు(25) తాపీ పని చేసుకుంటూ ఉపాధి పొందుతున్నాడు. ఇతనికి ఏడాది క్రితం కాకినాడ జిల్లా గొల్లప్రోలు మండలం చేబ్రోలుకు చెందిన అరుణతో వివాహం అయ్యింది. ఈ క్రమంలోనే తాపీ పని చేసుకునే క్రమం లోనే అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరంకు చెందిన కుర్లు డిబేరా అనే యువతితో పరిచయం ఏర్పడిరది. హతుడు నాగశేషు, డిబేరాల మధ్య మధ్య గత ఏడేళ్లుగా ప్రేమ వ్యవహారం నడుస్తోంది. అదికాస్త వివాహేతర సంబధానికి దారితీయగా డిబేరా నాగశేష ుకు రూ.2 లక్షల నగదు, బంగారు గొలుసు ఇచ్చింది. అది ఇవ్వాలని గత కొంతకాలంగా ఆమె నాగశేషును అడుగు తున్నా ఇవ్వడం లేదని, అంతేకాకుండా వీరి మధ్య కొంతకాలంగా గొడవలు జరుగుతున్నట్లు కూడా పోలీసులు నిర్ధారణకు వచ్చారు. ఈ క్రమంలోనే తన డబ్బు, గొలుసు వెంటనే ఇవ్వాలని డిబేరా డిమాండ్ చేసినా అతని నుంచి ఎటువంటి స్పందన లేకపోవడంతో చంపాలని నిర్ణయం తీసుకున్నట్లు పోలీ సులు ప్రాథమికంగా నిర్ధారణకు వచ్చినట్లు తెలుస్తోంది. హతుడు నాగశేషుపై విపరీతంగా ఆవేశంతో రగిలిపోయిన డిబేరా రాజవొమ్మంగి ప్రాంతానికి చెందిన శివన్నారాయణ అనే యువకుడితో కలిసి బుధవారం అర్ధరాత్రి తాపీమేస్త్రి అయిన ఒమ్మి నాగశేషు నిద్రిస్తున్న ఇంటి వద్దకు వచ్చిందని పోలీసులు చెప్పారు. నాగశేషు ఇంటి మేడపై నిద్రిస్తున్నాడని అప్పటికే డిబేరాకు తెలియడంతో నేరుగా పైకి ఎక్కి నిద్రిస్తున్న నాగశేషుపై డిబేరా, ఆమె వెంట వచ్చిన శివన్నారాయణ దాడి చేశారు. ఆపై వెంట తెచ్చుకున్న కత్తిపీటతో తీవ్రంగా గాయపరిచి, నాగశేషు గొంతుకోసే ప్రయత్నం చేశారు. తీవ్రగాయాలపాలైన హతుడు పెద్దపెద్ద కేకలు వేయడంతో అక్కడి నుంచి డిబేరా, శివన్నారాయణ పారిపోయారు. దీంతో హతుని తల్లి గంగతోపాటు స్థానికులు డాబాపైకి వచ్చి చూసేసరికి తీవ్ర రక్తపు మడుగులో కొట్టుమిట్టాడుతున్న నాగశేషును 108లో గోకవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అతని పరిస్థితి మరింత విషమించడంతో రంపచోడవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడు. సమాచారం తెలుసుకున్న ఎస్సై నాగశివబాబు సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. నార్త్ జోన్ డీఎస్పీ కడలి వెంకటేశ్వరరావు సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు తెలుసుకున్నారు. అర్ధరాత్రి మృతుడి హాహాకారాలు విన్న స్థానికులు తీవ్ర భయభ్రాంతులకు గురయ్యామని తెలిపారు.

# రఘురామ కస్టొడియల్ టార్చర్

**గుంటూరు :**

వైఎస్ఆర్‌సీపీ రెబల్ ఎంపీ రఘురామకృష్ణరాజును సీఐడీ అధికారులు కస్టోడియల్ టార్చర్ కు గురి చేశారన్న అంశంపై హైకోర్టు కీలక ఉత్తర్వులు జారీ చేసింది. రఘురామకృష్ణం రాజును అదుపులోకి తీసుకున్న సమయంలో కాల్ డేటాను స్వాధీనం చేసుకొని భద్ర పరచాలని సీబీఐకు ఏపీ హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. కాల్ డేటాను వెంటనే సేకరించాలని సీబీఐకి హైకోర్టు సూచించింది. తన కస్టోడియల్ టార్చర్ పై సీబీఐ విచారణ జరపాలని ఏపీ హైకోర్టులో ఎంపీ రఘురామకృష్ణంరాజు పిటీషన్ దాఖలు చేశారు. చాలా కాలం విరామం తర్వాత ఈ పిటిషన్ విచారణకు వచ్చింది. టెలికం నిబంధనల ప్రకారం రెండు సంవత్సరాలు మాత్రమే కాల్ డేటా ఉంచుతారని విచారణ సందర్భంగా హైకోర్టు దృష్టికి తీసుకు వచ్చారు రఘురామకృష్ణం రాజు న్యాయవాది నౌమిన్. వెంటనే కాల్ డేటాను ప్రిజర్వ్ చేయాల్సిందిగా ఆదేశాలు ఇవ్వాలని అభ్యర్ధించారు. సీబీఐ తరపున అడిషనల్ సోలిసిటర్ జనరల్ హరినాథ్ వాదనలు వినిపించారు. ఈ కేసుకు సంబంధించిన ఎఫ్ఐఆర్ సిఐడీ వద్ద ఉందని అందువల్ల కాల్ డేటాను సీఐడీ సేకరించాలని అడిషనల్ సోలిసిటర్ జనరల్ హరినాథ్ వాదించారు. పిటీషనర్ ఆరోపణలే సిఐడీ మీద అయితే... అదే సంస్థను కాల్ డేటా ఎలా సేకరించమంటారని హైకోర్టు ప్రశ్నించారు. మరో వైపు ఈ కేసులో సీఐడీ ఇంప్లీడ్ పిటిషన్ దాఖలుచేసింది. ల కాల్ డేటా సేకరించమనడం చట్ట విరుద్ధమని సీఐడీ తరపు న్యాయవాది వాదించారు. సీఐడీ ఇంప్లీడ్ పిటీషన్ ను ఇంకా అనుమతించలేదని పేర్కొన్న హైకోర్టు.. సీబీఐకు ఇవ్వాలా... లేదా అనేది కోర్టు ఇంకా నిర్ణయించలేదని, ఈ కేసులో కాల్ డేటా కీలకమని రఘురామ తరపు లాయర్ హైకోర్టు దృష్టికి తీసుకెళ్లారు. దీంతో వెంటనే కాల్ డేటాను సేకరించి భద్రపరచాలని సీబీఐని హైకోర్టు ఆదేశించింది. కేసు విచారణ ను వేసవి సెలవుల అనంతరానికి వాయిదా వేసింది. రెండేళ్ల కిందట రఘురామ కృష్ణరాజును ఆయన పుట్టిన రోజున హైదరాబాద్ లోని ఇంట్లో అరెస్ట్ చేశారు. ఏ కేసులు పెట్టారో కూడా చెప్పలేదు. నోటీసులు ఇవ్వలేదు. బలవంతంగా



హైదరాబాద్ నుంచి తీసుకెళ్లారు. ఆ రాత్రి కస్టడీలో ఉంచుకున్నారు. తర్వాతి రోజు కోర్టులో ప్రవేశ పెట్టారు. ఈసందర్భంగా తనను సీఐడీ అధికారులు తీవ్రంగా కొట్టారని రఘురామకృష్ణరాజు ఆరోపిం చారు. అప్పట్లో కోర్టు వైద్య పరీక్షలకు ఆదేశించింది. సికింద్రాబాద్ మిలటరీ ఆస్పత్రిలో పరక్షలు చేశారు. గాయాలు అయినట్లుగా తేల్చారు. తనను కొట్టింది సీఐడీ చీఫ్ సునీల్ కుమార్ అని, వీడియోలో చూసింది సీఎం జగన్ అని, దీని వెనుక ఎవరున్నారన్న దానిపై విచారణ జరపాలని హైకోర్టులో పిటిషన్ వేశారు. లోక్ సభ ప్రివిలేజ్ కమిటీకి కూడా ఫిర్యాదు చేశారు.

## భార్యను హతమార్చిన భర్త

**అనకాపల్లి**



అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలం చీడిక గ్రామంలో భార్య ను భర్త హత్య చేసాడు. శుక్రవారం అర్ధరాత్రి 12 గంటల సమయంలో హత్య జరిగినట్లు నక్కపల్లి పోలీసులు గుర్తించారు. చీడిక గ్రామంలో తమ నివాసం వద్దే చిడిపల్లి రాజ్యలక్ష్మి( 26 ) పై అనుమానం తో నే తన భర్త నాగేంద్ర వర్మ ఈ హత్య చేసినట్లు సమాచారం.రాజ్యలక్ష్మి కి నాగేంద్ర వర్మ లకు ఇద్దరు ఆడపిల్లలు. భర్త నాగేంద్ర వర్మ నక్కపల్లి పోలీస్ స్టేషన్లో లొంగిపోయాడు. ఎస్.ఐ శిరీష నాగేంద్ర వర్మ పై కేసు నమోదు చేసారు. సంఘటనా స్థలానికి చేరుకున్న క్లూస్ టీమ్ దర్యాప్తు ప్రారంభించింది. సీఐ నారాయణ రావు సంఘటనా స్థలానికి చేరుకున్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకుల మృతి

**అనకాపల్లి**
అనకాపల్లి జిల్లా అచ్యుతాపురం మండలం వెదురువాడ సమీపంలో రోడ్డు ప్రమాదం జరిగింది. బ్రాండిక్స్ పరిశ్రమకు చెందిన బస్సు ఢీకొని ఇద్దరు యువకులకు తీవ్ర గాయాలు అయ్యాయి. యాక్సిడెంట్ అనంతరం బస్సుని బస్సు డ్రైవర్ వదిలి పరారయ్యాడు. గాయపడినవారిని అనకాపల్లి ఎన్.టి.ఆర్.హాస్పటల్ కి తరలించారు. అక్కడ చికిత్సపొందుతూ ఇద్దరు యువకులూ మృతి చెందారు. మృతులు వెదురువాడ గ్రామానికి చెందిన కారుకుండి శ్రీను(25), కిల్లాడి శ్రీను(26). పోలయీసులు కేసు నమోదుచేసి నిందితుడి ఆచూకీకొరకు ఆరాతీస్తున్నారు.

## శ్రీవారి ఆలయంలో యాత్రికుల రద్దీ

**ద్వారకాతిరుమల**
శ్రీనివాసా గోవిందా.. వెంకటరమణా గోవిందా అంటూ స్వామి వారి ఆలయానికి వచ్చిన యాత్రికులు, భక్తివిశ్వాసాలతో తమ మొక్కుబడులు తీర్చుకున్నారు. శ్రీవారి పుణ్యక్షేత్రం ద్వారకాతిరుమల శనివారం భక్తుల రాకతో కళకళలాడింది. స్వామికి ప్రీతికరమైన రోజు కావడంతో ఆలయానికి దాదాపు 10వేల మంది పైబడి యాత్రికులు వచ్చి స్వామి, అమ్మవార్లను దర్శించినట్లు ఆలయవర్గాలు భావిస్తున్నాయి. పెరిగిన భక్తుల రద్దీ ఆలయానికి వచ్చిన పలువురు యాత్రికలు ముందుగా కేశఖండనశాలలో మొక్కుబడులు తీర్చుకున్నారు. దర్శనానంతరం వారంతా స్వామివారి ఉచిత అన్నప్రసాదాన్ని స్వీకరించారు. శ్రీవారి సాధారణ దర్శనానికి సుమారు 2 గంటల పైబడి సమయం పట్టింది.భక్తుల రాకతో ఆలయ పరిసరాలు ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి.

## జడా శ్రావణ్ కుమార్ అరెస్టు

**విజయవాడ**
అమరావతి రైతులకు మద్దతుగా పాదయాత్ర కు బయలుదేరిన జై భీం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు జడా శ్రావణ్ కుమార్ హోటల్ నుంచి బయటకు రాగానే పోలీసులు అనుమతి లేదంటూ అదుపులోకి తీసుకున్నారు. ప్రభుత్వం, పోలీసులు తీరు పై అయన ఆగ్రహం వ్యక్తం చేసారు.
శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న దమనకాండ కు వ్యతిరేకంగా పాదయాత్ర చేయాలని నిర్ణయించా. నా పాదయాత్ర ను అడ్డుకుని పోలీసులు అన్యాయం గా అరెస్టు చేశారు. ఆర్ 5 జోన్ పై ప్రభుత్వం దుర్మార్గం తో వ్యవహరిస్తుంది. రైతులకు మద్దతు గా పాదయాత్ర చేస్తే తప్పేంటి. జిఒ నంబర్ ఒన్ రద్దు చేసినా నన్ను ఎలా అరెస్టు చేస్తారు. ఈ అక్రమ అరెస్టు కు నిరసనగా ఈక్షణం నుంచి ఆమరణ దీక్ష కు దిగుతున్నా. జైలులో పెట్టినా, ఆస్పత్రి లో ఉన్నా నా దీక్ష కొనసాగుతుంది. ఈ అరెస్టు పై సిఎం స్వయంగా గా స్పందించాలి. ప్రజాస్వామ్యమా, రాచరికమా అనేది జగన్మోహన్ రెడ్డి చెప్పాలని అన్నారు.

## హజ్ యాత్రికులకు ఖరారయిన ఎంబార్కేషన్

**విజయవాడ**
ఆంధ్రప్రదేశ్లోని హజ్ యాత్రికుల కోసం విజయవాడ నుంచి ఎంబార్కేషన్ ఖరారైంది. విజయవాడను తమ ఎంబార్కేషన్ పాయింట్గా ఎంచుకున్న హజ్ యాత్రికులందరికీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం అదనపు నిధులను అందిస్తోంది. ప్రతి హజ్ యాత్రకులకి ? 80,000 హజ్ అప్లికేషన్లో అందించిన బ్యాంక్ ఖాతాలో జమ చేయబడుతుంది. సోమవారం నాటికి మొత్తం జమ అయ్యే అవకాశం ఉంది.హజ్ యాత్రికులందరూ బ్యాలెన్స్ మొత్తాన్ని 15- మే 2023 లోపు లేదా అంతకు ముందు చెల్లించాలని సూచించారు.

## 2024 లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ దే విజయం

**న్యూ ఢిల్లీ :**
కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర కర్ణాటకలో 50 నియోజక వర్గాల మీదగా వెళ్లిందని.. ఆ 50 స్థానాల్లో బీజేపీ కేవలం 4సీట్లు మాత్రమే గెల్చిందని ఏఐసీసీ సెక్రెటరీ వంశీ చందర్ రెడ్డి పేర్కొన్నారు. రాహుల్ గాంధీ యాత్ర ప్రభావం చాలా ఉందన్నారు. డిసెంబర్‌లో జరిగే తెలంగాణ, మధ్యప్రదేశ్, ఛత్తీస్ ఘడ్‌లో, రాజస్థాన్ ఎన్నికల్లో సైతం కాంగ్రెస్ గెలుస్తుందన్నారు. వచ్చే 2024 లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ ఘన విజయం సాధిస్తుందన్నారు. రేపు సీఎల్పీ సమావేశం జరగనుందని.. మెజారిటీ ఎమ్మెల్యేల అభ్యర్థుల నిర్ణయం మేరకు సీఎంని ఎన్నుకుంటారని వంశీచందర్ రెడ్డి పేర్కొన్నారు.

# 2014 కూటమే... మళ్లీ 2024లో...

**కాకినాడ :**

జనసేన అధినేత పవన్ కల్యాణ్ రాజకీయ పొత్తుల విషయంలో చాలా క్లారిటీగా చెప్పారు. ఓట్లు చీలనివ్వబోమన్న తమ వ్యూహాన్ని నొక్కి చెప్పారు. అదే సమయంలో కలసి రావాలని బీజేపీని కోరడానికే ఢిల్లీ వెళ్లానని పవన్ కల్యాణ్ తొలి సారి నేరుగా చెప్పారు. అక్కడ బీజేపీ స్పందన ఏమిటన్నది మాత్రం పవన్ కల్యాణ్ చెప్పలేదు. ఆంధ్రప్రదేశ్ బీజేపీ కలసి వస్తుందా ? అసలు పవన్ కల్యాణ్ ప్రతిపాదనపై బీజేపీ అగ్రనేతలు ఏమన్నారు ? ఏపీ రాజకీయాలపై వారిలో ఎలాంటి చర్చ జరుగుతోంది ?జనసేన అధినేత పవన్ కల్యాణ్ 2014లో పార్టీ పెట్టారు. అయితే పార్టీ పెట్టిన వెంటనే పోటీ చేయడం కన్నా ఎన్డీఏలో చేరి.. మద్దతు ఇవ్వడం మంచిదనుకున్నారు. ఒక్క ఎమ్మెల్యే సీటు కూడా తీసుకోలేదు. ఎన్డీఏ గెలిచింది. కేంద్రంలో , రాష్ట్రంలోనూ ఎన్డీఏ కూటమి అధికారం చేపట్టింది. కేంద్రంలో టీడీపీ నేతలు మంత్రి పదవులు తీసుకున్నారు. రాష్ట్రంలో బీజేపీ నేతలు తీసుకున్నారు. కానీ జనసేన పార్టీ మాత్రం పదవులకు దూరంగా ఉంది. ఎమ్మెల్యే , గవర్నర్ కోటా వంటి ఎమ్మెల్సీ ఎన్నికలు, రాజ్యసభ వంటి సీట్ల విషయంలో తెలుగుదేశం పార్టీ ఆఫర్ ఇచ్చినప్పటికీ జనసేనాని పదవులు తీసుకోవడానికి నిరాకరించారు. 2019 ఎన్నికల్లో తన బలం ఎంతో తేల్చుకోవాలని ఆయన బీఎస్పీతో కలిసి ఎన్నికల్లో పోటీ చేశారు. ఇప్పుడు వైసీపీని ఓడించడానికి మరోసారి 2014 కూటమి రావాలని కోరుకుంటున్నారు. నిజానికి పవన్ కల్యాణ్..బీజేపీతో అధికారిక పొత్తులో ఉన్నారు. ఏపీలో జనసేన, బీజేపీ మిత్రపక్షాలు. రాజకీయంగా కలిసి పని చేయడం లేదు. కానీ సాంకేతికంగా రెండు పార్టీలు పొత్తులో ఉన్న పార్టీలు. ఇప్పుడు కలుపుకోవాల్సింది టీడీపీనే. అయితే పవన్ కల్యాణ్ మాత్రం తాము టీడీపీతో వెళ్తామని బీజేపీని కూడా కలిసి రావాలని కోరుతున్నారు. బీజేపీ, జనసేన పొత్తు వల్ల ఎంత ప్రయోజనం ఉంటుందో.. స్థానిక సంస్థల ఎన్నికల్లో.. తిరుపతి ఉపఎన్నికల్లో క్లారిటీ వచ్చింది. ఇద్దరూ కలిసి పని చేయడం వల్ల ఓట్ల చీలిక పెరుగుతుంది తప్ప.. ఓట్లు కన్సాలిడేట్ అయ్యే అవకాశం లేదు. రాష్ట్రంలో ప్రధాన ప్రతిపక్ష పార్టీగా ఉన్న టీడీపీ కలిస్తేనే.. ప్రత్యామ్నాయ కూటమి సిద్ధమవుతుంది. అందుకే పవన్ టీడీపీతో కలిసి రావాలని బీజేపీని కోరుతున్నారు. ఓ వైపు పవన్ కల్యాణ్ ఢిల్లీ వెళ్లి టీడీపీతో కలిసి పని చేయాలనే సంకేతాలు ఇవ్వడం.. మరో వైపు చంద్రబాబు కూడా రిపబ్లిక్ టీవీ చానల్‌తో మాట్లాడుతూ ..మోదీకి పూర్తి మద్దతు ప్రకటించడంతో రెండు వైపులా ప్రయత్నాలు జరుగుతున్నట్లుగా క్లారిటీ వచ్చినట్లయింది. ఎన్డీఏలో చేరుతామా లేదా అన్నది కాలం నిర్ణయిస్తుందని చెప్పుకొచ్చారు. నిజానికి చంద్రబాబు ఎన్డీఏలో చేరుతారని గత ఏడాది నుంచి ప్రచారం జరుగుతోంది. రెండు సార్లు ఢిల్లీలో చంద్రబాబు మోదీని కలిశారు. అమిత్ షాను నారా లోకేష్ ఓ సారి రహస్యంగా కలిశారన్న ప్రచారమూ జరిగింది. అయితే ఆ తర్వాత డెవలప్‌మెంట్స్ ఏమీ లేవు. ఇప్పుడు పవన్ ప్రకటనతో మరోసారి ఈ అంశం తెరపైకి వచ్చింది. టీడీపీతో మళ్లీ కలిసే అంశంలో బీజేపీ స్పందన ఎలా ఉండబోతోందనేది కీలకం. ఎందుకంటే ఏపీలో వైసీపీ నేతలు ఆ పార్టీతో సన్నిహితంగా ఉంటున్నారు. ఢిల్లీలో ఎలాంటి మద్దతు కావాలన్నా ఇస్తున్నారు. అదే సమయంలో రాష్ట్రం కోసం డిమాండ్ల పేరుతో వారిని ఇబ్బంది పెట్టడం లేదు. కొన్ని అప్పులు ఇస్తే చాలని సర్దుకుంటున్నారు. అందుకే కేంద్రం వైసీపీ విషయంలో సానుకూలంగా ఉందని చెబుతున్నారు. మరి ఇప్పుడు పవన్ కల్యాణ్.. కలిసి వస్తే రావాలి లేకపోతే వైసీపీ విముక్త ఏపీ కోసం టీడీపీతో వెళ్తామని తేల్చేయడంతో ఏం చేయబోతోందనేది ఆసక్తికరంగా మారింది.

# జొన్నాడలో హిజ్రా దారుణ హత్య

**అంబేద్కర్ కోనసీమ**

ఆలమూరు మండలం జొన్నాడ గ్రామంలో 216(ఏ) జాతీయ రహదారిపై కాలువ డ్యామ్ వద్ద హిజ్రాను గుర్తు తెలియని వ్యక్తులు దారుణ హత్య చేసి పంట కాలువలో విసిరి వేశారు.స్థానికులు తెలియజేసిన వివరాలు ప్రకారం పశ్చిమగోదావరి జిల్లా మాధవరం మండలం ఉప్పరగూడెం గ్రామానికి చెందిన మరిపట్ల ఆనంద్ (33) అనే వ్యక్తి (హిజ్రాను) గుర్తుతెలియని వ్యక్తులు శుక్రవారం రాత్రి తీవ్రంగా గాయపరిచి హత్యచేసి పంట కాలువలో విసిరివేశారు.ఈ మేరకు శనివారం ఉదయం కొత్తపేట డిఎస్పి కే.వెంకటరమణ, రావులపాలెం సర్కిల్ సీఐ రజిని కుమార్, రావులపాలెం ఎస్సై వెంకటరమణ కలిసి హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకుని పూర్తి ఆధారాలు కొరకు వేలిముద్ర నిపుణులను,డాగ్ స్క్వాడ్ బృందాన్ని పిలిపించి



స్థానిక ఎస్ఐ ఎస్.శివప్రసాద్ తమ సిబ్బంది సహకారంతో మరిన్ని ఆధారాలు సేకరించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం స్థానిక ఏరియా ఆసుపత్రికి తరలించారు.దీనిపై స్థానిక ఎస్సై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలియజేశారు.

## పవన్ కళ్యాణ్ ముఖ్యమంత్రి అయితేనే నిరుపేదలకు మంచిది

**పిఠాపురం**

నిరుపేదలకు మంచి జరగాలన్న రాష్ట్ర అభివృద్ధి చెందాలి అన్న పవన్ కళ్యాణ్ లాంటి సమర్థుడు అయిన వ్యక్తులు ముఖ్యమంత్రి అయితేనే జరుగుతాయని పిఠాపురం నియోజకవర్గం జనసేన నాయకులు డాక్టర్ పిల్లా శ్రీధర్ తెలియజేశారు పవన్ రావాలి పాలన మారాలి అనే నినాదంతో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ 2024లో ముఖ్యమంత్రి అవ్వాలని దేవుడిని ప్రార్థిస్తూ పిఠాపురంలో పిఠాపురం నియోజకవర్గం జనసేన నాయకులు డాక్టర్ పిల్లా శ్రీధర్ ఆధ్వర్యంలో పిఠాపురం ప్రముఖ పుణ్యక్షేత్రమైన పాదగయ క్షేత్రం నుండి తొలి తిరుపతి వరకు పవన్ కోసం పాదయాత్ర కార్యక్రమాన్ని చేపట్టారు ముందుగా డాక్టర్ పిల్లా శ్రీధర్ డాక్టర్ పిల్లా దీపిక దంపతులు జనసేన కార్యకర్తలు వీర మహిళతో కలిసి పాదగయ క్షేత్రంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు స్వయంభు దత్తాత్రేయ స్వామి వారికి పురుహూతిక అమ్మవారికి కుక్కుటేశ్వర స్వామి వారికి పూజలు నిర్వహించారు అనంతరం పాదగయ క్షేత్రం నుండి భారీ ర్యాలీగా డాక్టర్ పిల్లా శ్రీధర్ పవన్ కోసం పాదయాత్ర ప్రారంభించారు పిఠాపురం పట్టణం కుమారపురం.కందరాడ. ఈ.ఐ.పాలెం. మీదుగా విరవాడ. విరవ. తదితర గ్రామాలు మీదుగా ఈ పాదయాత్ర కొనసాగింది దారి పొడవునా గోవింద నామ స్మరణతో మారు మోగింది పవన్ కళ్యాణ్ జిందాబాద్ అనే నినాదాలతో పాదయాత్ర కొనసాగింది దారి పొడవునా డాక్టర్ పిల్లా శ్రీధర్ కు డాక్టర్ పిల్లా దీపికకు వీరమహిళలు. హారతులు ఇస్తూ స్వాగతాలు పలికారు ఈ పాదయాత్రలో పిఠాపురం నియోజకవర్గానికి చెందిన జన సైనికులు వీర మహిళలు వేలాదిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా డాక్టర్ పిల్లా శ్రీధర్ మీడియాతో మాట్లాడుతూ జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కు జన బలంతో పాటు దైవ బలం తోడు ఉండాలని ఉద్దేశంతోనే ఈ పాదయాత్ర .చేపట్టడం జరిగిందని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు..

# ఏడాది పాటు గులాబీ ఉత్సవాలు

**హైదరాబాద్ :**

తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడి తొమ్మిదేళ్లు పూర్తయి పదో ఏట అడుగుపెడుతున్న సందర్భంగా 'దశాబ్ది ఉత్సవాల' నిర్వహిణకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమైంది. 2014 జూన్ 2న తెలంగాణ ఏర్పడగా.. 2023 జూన్ 2వ తేదీన పదో వసంతంలోకి అడుగుపెడుతోంది. ఈ క్రమంలో గత తొమ్మిదేళ్ల అవలోకనాన్ని గుర్తుచేసుకుంటూ.. ఉత్సవంగా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది.రాష్ట్రం ఏర్పడిన రోజున వివిధ రంగాల్లో తెలంగాణ పరిస్థితి, ప్రస్తుతం తెలంగాణలో నెలకొన్న పరిస్థితులను గణాంకాలతో సహా ప్రజల ముందుంచాలని భావిస్తోంది. ఎన్నికల ఏడాదికావడంతో.. క్షేత్రస్థాయిలో ఉత్సవాలతో ప్రజల మన్ననలు పొందాలనే ఆలోచనకు వచ్చింది. ఈ కార్యక్రమానికి జూన్ 1వ తేదీన శ్రీకారం చుట్టనున్నట్టు ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి.ఏటా రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా ఆ ఏడాదిలో సాధించిన పురోగతికి సంబంధించిన వివరాలను అన్ని శాఖలు ప్రభుత్వానికి అందజేసేవి. ఈసారి కూడా అలా వివరాల సేకరణపై ఆర్థిక శాఖ దృష్టి పెట్టింది. అయితే ఒక్క ఏడాది కాకుండా.. గత తొమ్మిదేళ్లలో రాష్ట్రంలోని అన్ని శాఖల పరిధిలో జరిగిన పురోగతి వివరాలను సేకరిస్తోంది. ఆర్థిక శాఖ ఉన్నతాధికారులు ప్రతి శాఖ నుంచి పూర్తిస్థాయిలో వివరాలు తెప్పించుకుంటున్నారు. రెండు రోజుల్లో డేటా పంపాలని ఆర్థిక శాఖ నుంచి అన్ని శాఖలకు సమాచారం అందింది.రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ప్రత్యేకంగా ఈ పనిని పర్యవేక్షిస్తున్నారు. సేకరించిన వివరాలను ప్రత్యేకంగా క్రోడీకరించనున్నారు. సీఎస్ సూచనల మేరకు ప్రతి శాఖతోపాటు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి పథకాలకు సంబంధించిన సావనీర్‌లను రూపొందించే పనిలో ప్రభుత్వ యంత్రాంగం నిమగ్నమైంది. ఈ సావనీర్‌లు, కాఫీ టేబుల్ కేలండర్లలో ఆయా శాఖల్లో 2014 నాటి పరిస్థితి ఏమిటి? ప్రస్తుత పరిస్థితి ఏమిటన్న వివరాలను పొందుపరుస్తున్నారు. ప్రస్తుతం అన్ని ప్రభుత్వ శాఖల్లో ఇదే కసరత్తు జరుగుతోందితెలంగాణ ఏర్పాటైన తర్వాత ప్రభుత్వం పలు అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమల్లోకి తెచ్చింది. ఆసరా పింఛన్ల పెంపు, రైతుబంధు, దళిత బంధు, కేసీఆర్ కిట్, కల్యాణలక్ష్మి, షాదీముబారక్, సబ్సిడీ గొర్రెల పంపిణీ, ఉచిత చేప పిల్లల పంపిణీ, ధాన్యం ఉత్పత్తిలో రికార్డు, అంబేడ్కర్ ఓవర్సీస్ విద్యానిధి, కాళేశ్వరం ప్రాజెక్టు, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, కొత్త మెడికల్ కళాశాలల ఏర్పాటు, ఎస్సీ, ఎస్టీ, మైనారీ?ట, బీసీ గురుకులాల ఏర్పాటు వంటివి.. రాష్ట్ర సామాజిక, ఆర్థిక, విద్య, వైద్య రంగాల్లో అనేక మార్పులు తీసుకువచ్చాయి. ఈ పథకాలకు సంబంధించిన గణాంకాలతోపాటు.. వాటి అమలు ద్వారా వచి?చన మార్పును కళ్లకు కట్టినట్టు ప్రజలకు వివరించేలా ఈ దశాబ్ది ఉత్సవాలను నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ప్రజల మన్నన్లు పొందేలా..ఎన్నికల ఏడాది కావడంతో గత తొమ్మిదేళ్లలో రాష్ట్రం సాధించిన అభివృద్ధిని ప్రజలకు అర్థమయ్యేలా వివరించడం ద్వారా వారి మన్ననలు పొందడమే ఈ దశాబ్ది ఉత్సవాల ఉద్దేశమని అధికార వర్గాలు చెప్తున్నాయి. ఏ పథకం అమలు చేసినా గణంకాలు మారుతుంటాయని.. కానీ ఆయా పథకాలు, ప్రాజెక్టుల ద్వారా సమాజంలో వచి?చన మార్పును వివరించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయని అంటున్నాయి. కొత్త జిల్లాల ఏర్పాటు ద్వారా ప్రజలకు పాలనను చేరువగా తీసుకువచ్చామని.. ప్రతీ జిల్లాలో సమీకృత కలెక్టరేట్ల ద్వారా జిల్లా అధికార యంత్రాంగమంతా ఒకేచోట ప్రజలకు అందుబాటులోకి తెచ్చామని వివరించనున్నట్టు సమాచారం. అద్భుతంగా నిర్మించిన నూతన సచివాలయం, తెలంగాణ ఏర్పాటుకు స్ఫూర్తి నిచి?చన బీఆర్ అంబేద్కర్ 125 అడుగుల విగ్రహ స్థాపన, తెలంగాణ ఉద్యమం, అమరుల త్యాగాలను గుర్తు చేసుకునేలా అమరవీరుల స్మారకం, అమరజ్యోతి వంటి వాటిని సగర్వంగా చాటాలని భావిస్తున్నట్టు తెలిసింది.దశాబ్ది ఉత్సవాలను ఈ ఏడాది జూన్ 1 నుంచి వచ్చే ఏడాది జూన్ 2వ తేదీ వరకు నిర్వహించాలని.. చివరి రోజున ప్రత్యేకంగా వేడుకలు జరపాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. కానీ మధ్యలో ఎన్నికలు ఉన్న నేపథ్యంలో.. తొలుత ఈ ఏడాది జూన్ 1 నుంచి వారం రోజుల పాటు ఉత్సవాలకు ప్రణాళిక సిద్ధం చేసినట్టు తెలిసింది. ఈ వారం రోజుల పాటు గ్రామస్థాయి నుంచి హైదరాబాద్ దాకా వివిధ దశల్లో ఉత్సవాలు నిర్వహించాలని భావిస్తోంది. దీనికి సంబంధించిన రూట్‌మ్యాప్‌ను ప్రభుత్వ వర్గాలు త్వరలో ఖరారు చేయనున్నాయి.

### బడ్జెట్ లో భారీ కేటాయింపు

రాష్ట్ర అవతరణ ఉత్సవాల నిర్వహణలో భాగంగా 2023-24 బడ్జెట్‌లో ఐ అండ్ పీఆర్ డిపార్ట్ మెంట్‌కు సుమారు వెయ్యి కోట్లను ప్రభుత్వం కేటాయించింది. ఈ కేటాయింపులను ఎన్నికల షెడ్యూల్ వచ్చే లోపు ఖర్చు చేయాలని సర్కారు భావిస్తోంది. ఈ ఏడాది చివరిలో అసెంబ్లీ ఎన్నికలు ఉండటంతో రెండింటికి ప్రభుత్వ ప్రచారం కలిసి వస్తుందని భావిస్తోంది.ఎన్నికల షెడ్యూల్ వెలువడటానికి ముందే విస్తృతంగా ప్రచార కార్యక్రమాలు చేపట్టాలని ప్రాథమికంగా నిర్ణయించారు. సమాచార శాఖకు కేటాయించిన బడ్జెట్ నాలుగు నెలల్లో ఖర్చు చేసేందుకు ప్లాన్ చేస్తున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ సాధించిన విజయాలను ప్రజల్లోకి తీసుకెళ్లడానికి ప్రభుత్వం తరపున చేస్తున్న ఖర్చు అనే విమర్శలు కూడా లేకపోలేదు.తెలంగాణలో రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత ఐ అండ్ పీఆర్ శాఖపై ఏనాడు పెద్దగా దృష్టి పెట్టని ముఖ్యమంత్రి ఇటీవలి కాలంలో రెండు, మూడు సార్లు ఆ శాఖ అధికారులతో సమావేశాలు నిర్వహించారు. ప్రస్తుతం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలు ప్రజలకు అర్థమయ్యే తీరుగా ప్రచారం చేయాలని అధికారులను సిఎం ఆదేశించారు. ఆ ప్రచారం అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ గెలుపు కోసం ఉపయోగపడే విధంగా డిజైన్ చేయాలని సూచించినట్టు తెలుస్తోందిరాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలకు అక్టోబరులో షెడ్యూలు విడుదల కావొచ్చు. ఈ లోపు ప్రభుత్వం తరుపున ప్రకటనల రూపంలో భారీగా ఖర్చు పెట్టాలని యోచిస్తోంది. ఈ డబ్బును ఎలా ఖర్చు చేయాలి? ఏయే రాష్ట్రాల్లో ఖర్చు చేయాలి? అనే అంశాలపై సీఎం కేసీఆర్ స్వయంగా కసరత్తు చేస్తున్నారు. ఎన్నికల షెడ్యూలు వస్తే ఎన్నికల కోడ్ అమల్లోకి వస్తుంది. ప్రభుత్వం నుంచి ప్రకటనలకు ఒక్క పైసా కూడా ఖర్చు చేయడానికి అవకాశం ఉండదు. షెడ్యూల్ కన్నా ముందే వాటిని ఖర్చు చేయాలని భావిస్తున్నారు.

# కర్ణాటకలో చెయ్యెత్తి జై కొట్టిన కాంగ్రెస్

**ఆంధ్రరత్న భవన్ లో అంబరాన్నంటిన సంబరాలు**

**విజయవాడ**



అఖిలభారత జాతీయ కాంగ్రెస్ కర్ణాటకలో అత్యధిక మెజారిటీతో గెలుపొందడంతో దేశవ్యాప్తంగా కాంగ్రెస్ శ్రేణులు విజయత్సవ సంబరాలు జరుపుకుంటున్నారు. పలు సంస్థల సర్వేలు విశ్లేషకుల విశ్లేషణలను నిజం చేస్తూ పార్టీ కర్ణాటకలో విజయ దుందుభి మ్రోగించింది. విజయవాడ ఆంధ్రరత్న భవన్ లో జరిగిన విలేకరుల సమావేశం లో ఏ.పి.సి.సి. అధ్యక్షులు గిడుగు రుద్రరాజు మాట్లాడుతూ కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ విజయం ప్రజల విజయమని వ్యాఖ్యానించారు. కర్ణాటకలోని తెలుగువారితో మంచి చైతన్యం వచ్చిందని ఇది రాబోతున్న సార్వత్రిక మరియు పార్లమెంట్ ఎన్నికలకు సెమిఫైనల్ గా ఆయన వర్ణించారు. అధ్యక్షులు గిడుగు రుద్రరాజు మరియు కర్ణాటక రాష్ట్ర అధ్యక్షులు శివ కుమార్ తో కలిసి మంచి సమన్వయంతో పని చేశామని అక్కడి నాయకులూ కూడా చాలా విస్తృతంగా ప్రజలను చైతన్య పరిచారని అన్నారు. ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటి తరపున రాష్ట్రము నుండి నాయకులు కార్యకర్తలతో కలిసి కర్ణాటకలో పార్టీని విజయంవైపు నడిపించామని అయన అన్నారు. కర్ణాటకలో పార్టీ విజయం చారిత్రాత్మకమైన విజయమని అన్నారు. తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ లో రాబెయే ఎన్నికల్లో సమైక్యంగా కృషి చేసి పార్టీని అధికారం లోకి తీసుకువచ్చే ప్రయత్నం చేస్తామన్నారు. దేశంలో వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలిచి తీరుతుంది అని రాహుల్ గాంధీ ప్రధాన మంత్రి అవ్వటం ఖాయం అని అధ్యక్షులు రుద్రరాజు ఖరాఖండిగా చెప్పారు. విలేకరుల సమావేశం అనంతరం విజయవాడ కాంగ్రెస్ ఆఫీస్ వద్ద అధ్యక్షులు రుద్ర రాజు నాయకత్వంలో బాణాసంచా కాల్చి కాంగ్రెస్ శ్రేణులు వివిధ జిల్లాల నుండి వచ్చిన నాయకులతో హోరెత్తిన నినాదాల మధ్య మిఠాయిలు పంచి పార్టీ శ్రేణులను ఉత్సాహ పరిచారు. విలేకరుల సమావేశంలో అధ్యక్షులతో పాటు కార్య నిర్వాహక అధ్యక్షులు సుంకర పద్మశ్రీ, విజయవాడ నగర అధ్యక్షులు నరహరశెట్టి నరసింహ రావు, లామ్ తాంతియా కుమారి, కొలనుకొండ శివాజీ, వి. గురునాధం, పి.వై. కిరణ్, ఏ.ఐ.సి.సి.సభ్యులు కాజా మొహిద్దీన్, మేడా సురేష్, మీసాల రాజేశ్వరరావు, రాజనాల రామ్మోహనరావు, డా. జి.శాస్త్రి, ధనికుల మురళి, పి. నాంచారయ్య, శ్రీరామమూర్తి, గొల్లు కృష్ణ, సతీష్, భాగ్యలక్ష్మి, ఖుర్షిదా, గౌస్ తదితర నయకులు, కార్యకర్తలు ఈ విజయోత్సవం లో పాల్గొన్నారు.

# జేపీఎస్‌లను చర్చలకు పిలిచే ప్రసక్తే లేదు

**హైదరాబాద్ :**

తెలంగాణలో సమ్మె చేస్తున్న జూనియర్ పంచాయతీ సెక్రటరీల విషయంలో కేసీఆర్ సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. ఇవాళ డిస్టిక్ పంచాయతీ ఆఫీసర్లతో సీఎస్ శాంతకుమారి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా పలు కీలక విషయాలను చర్చించినప్పటికీ విఫలం అయ్యాయి. జేపీఎస్‌లను చర్చలకు పిలిచే ప్రసక్తే లేదని సీఎస్ స్పష్టం చేశారు. శనివారం మధ్యాహ్నం 12 గంటల లోపు జూనియర్ పంచాయతీ కార్యదర్శులు ఉద్యోగంలో జాయిన్ అవ్వాలని ప్రభుత్వం డెడ్ లైన్ విధించింది. అంతేకాదు ఉద్యోగాలకు రాకపోతే వారిని ఉద్యోగుల కింద పరిగణించబడదని ప్రభుత్వం తేల్చి చెప్పేసింది. శనివారం నాడు విధుల్లో ఉన్నవారి జాబితాను మధ్యాహ్నం లోపు పంపాలని కలెక్టర్లను సీఎస్ ఆదేశించారు. సమ్మె విరమించని వారితో ప్రభుత్వానికి ఎలాంటి సంబంధం ఉండదని.. విధులకు హాజరుకాని వారి స్థానాల్లో తాత్కాలిక కార్యదర్శులను నియమించాలని కలెక్టర్లకు సీఎస్ సూచించారు. ఈ ప్రక్రియలో గతంలో జేపీఎస్ పరీక్ష రాసిన వారికి ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్లకు సీఎస్ ఆదేశించారు. సమ్మె విరమించి వస్తే డ్యూటీలో జాయిన్ కావచ్చు లేదంటే ఇప్పటికి వారి టర్మ్ ముగిసింది కాబట్టి ఎట్టిపరిస్థితుల్లోనూ వారికి ప్రభుత్వంతో సంబంధం లేదని సీఎస్ ప్రకటించేశారు. పంచాయతీరాజ్ జూనియర్ సెక్రటరీల విషయంలో టర్మినెట్ చేయాల్సిన అవసరం లేదని కూడా ప్రభుత్వం స్పష్టం చేసేసింది.

### రిక్రూటింగ్ ఇలా..!

రిక్రూటింగ్‌కు సంబంధించి ఎలా చేయాలి..? ఎవరెవర్ని తీసుకోవాలి..? అనేదానిపై జిల్లా కలెక్టర్లకు ప్రభుత్వం కీలక ఆదేశాలు జారీచేసింది. త్వరలోనే గ్రామ సర్పంచ్‌ల ఆధ్వర్యంలో గ్రామాల్లో గ్రామసభ నిర్వహించాలి. గతంలో పంచాయతీ సెక్రటరీ పరీక్షకు హాజరైన వారిని లేదా రిజర్వేషన్ ప్రాతిపదికగా తీసుకోవాలి. గ్రామసభ నిర్వహించిన తర్వాత విధుల్లోకి చేర్చుకోవాలి. డిగ్రీ చదివిన వారిని తాత్కాలికంగా పంచాయతీరాజ్ జూనియర్ సెక్రటరీలుగా నియామకం చేయాలని కలెక్టర్లను సీఎస్ ఆదేశించారు. మొత్తానికి చూస్తే.. ఇప్పుడు జేపీఎస్‌ల ముందు అయితే ఎలాంటి ఆప్షన్లు లేవనే చెప్పుకోవాలి. ఎందుకంటే జూనియర్ల పీరియడ్ అయిపోవడం ఒకటైతే.. పొడిగింపులు కూడా ఉండవని చెప్పడంతో దారులన్నీ మూసుకున్నట్లే. వెళ్తే శనివారం మధ్యాహ్నం జాబ్‌లో జాయిన్ అవ్వడమా..? లేకుంటే మిన్నకుండిపోవడమా..? అనేది జేపీఎస్‌లు తేల్చుకోవాల్సి ఉంది

# టమోటకు మద్దతు ధర చెల్లించాలి

**మదనపల్లె**

టమోటా పంటకు గిట్టుబాటు ధర చెల్లించి నేరుగా ప్రభుత్వం కొనుగోలు చేయాలని లేనిపక్షంలో అన్నమయ్య జిల్లా సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా చేపడతామని మాజీ ఎమ్మెల్యే, టిడిపి నాయకులు షాజహాన్ బాషా పేర్కొన్నారు. నేడు మదనపల్లె పట్టణంలోని ఆయన కార్యాలయంలో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో నాయకులు నాదెళ్ల విద్యాసాగర్, నీలకంఠ, నవీన్, షోఆఫ్ శీన, గిరీష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టమోటా ధరలు పడిపోవడంతో రైతులు ఆర్థికంగా చితికి పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి టమోటాను ప్రభుత్వమే నేరుగా కొనుగోలు చేసి ఆదుకోవాలని లేనిపక్షంలో ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

# ఇంకా పక్కాగా ప్రత్యక్ష నగదు బదిలీ

**గుంటూరు :**

ప్రజా సంక్షేమంలోపథకాల అమలులో పారదర్శకతకు, నిష్పాక్షికతకు పెద్ద పీట వేస్తోంది. ఇందులో భాగంగా ప్రతి పథకాన్ని ప్రతి లబ్ధిదారుకి ప్రత్యక్ష నగదు బదిలీ ద్వారా అందిస్తోంది. దీని ద్వారా అవినీతి, ఆశ్రితపక్షపాతానికి తావు లేకుండా పథకం ఫలాలు ప్రజలకు అందుతున్నాయి. ప్రత్యక్ష నగదు బదిలీని మరింత సమర్ధంగా అమలు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం సమన్వయ కమిటీలను ఏర్పాటు చేసింది.ముఖ్యమంత్రి అధ్యక్షతన పలువురు మంత్రులు సభ్యులుగా రాష్ట్ర స్థాయి కమిటీ ఏర్పాటు చేశారు. అలాగే రాష్ట్ర స్థాయి కమిటీ నిర్ణయాలను అమలు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) అధ్యక్షతన పలు శాఖల అధికారులు సభ్యులుగా ఎగ్జిక్యూటివ్ కమిటీని ఏర్పాటు చేశారు. ఈ మేరకు ఐటీ శాఖ కార్యదర్శి కోన శశిధర్ ఉత్తర్వులు జారీ చేశారు.'ప్రత్యక్ష నగదు బదిలీకి అత్యంత సానుకూల ప్రభావం ఉన్న నేపథ్యంలో పథకాల వర్క్‌ఫ్లోను నిరంతరం క్రమబద్ధీకరించడంతో పాటు కొత్తగా వస్తున్న సాంకేతికతలను స్వీకరించడం, వివిధ విభాగాలను సమన్వయం చేయడం, లీకేజీలను తగ్గించడం బదిలీ వ్యయాన్ని తగ్గించడం ద్వారా మరింత సమర్ధవంతంగా అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. అందులో భాగంగానే సమన్వయ కమిటీలను ఏర్పాటు చేసినట్లు ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. నవరత్నాల్లోని పలు పథకాలను ప్రత్యక్ష నగుదు బదిలీ ద్వారా అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం ముందుంది.వివిధ పథకాల లబ్ధిదారుల ఖాతాలకు నేరుగా ఆర్థిక సాయం అందుతోంది. సమర్ధంగా, పారదర్శకంగా, జవాబుదారీగా ఎటువంటి లీకేజీ లేకుండా ప్రత్యక్ష నగదు బదిలీ అమలవుతోంది అనడానికి లబ్ధిదారులే ప్రత్యక్ష సాక్ష్యంగా నిలుస్తున్నారు. అలాగే ఈ విధానం సామాజిక శ్రేయస్సుపై సానుకూల ప్రభావం చూపుతోంది. లబ్ధిదారులతో పాటు స్థానిక ఆర్థిక వ్యవస్థలను బలోపేతం చేస్తోంది. ఇలాంటి ప్రత్యక్ష నగదు బదిలీని మరింత సమర్ధంగా అమలు చేయడం కోసమే సమన్వయ కమిటీలను ప్రభుత్వం ఏర్పాటు చేసింది' అని ఆ ఉత్తర్వుల్లో తెలిపారు. ముఖ్యమంత్రి అధ్యక్షతన ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, ఐటీ, పరిశ్రమలు, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, సాంఘిక సంక్షేమ శాఖ, గిరిజన సంక్షేమ శాఖ, మైనారిటీ సంక్షేమ శాఖ, ఆరోగ్య, వైద్య, కుటుంబ సంక్షేమ, కార్మిక, ఉపాధి, శిక్షణ, మహిళా, శిశు అభివృద్ధి శాఖల మంత్రులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సభ్యులుగా ఉంటారు. ఐటీ శాఖ ముఖ్య కార్యదర్శి సభ్య కన్వీనర్‌గా ఉంటారు. ఈ కమిటీకి ముఖ్యమంత్రి ఏ మంత్రినైనా లేదా నిపుణులనైనా ఆహ్వానించవచ్చు. రాష్ట్రస్థాయి కమిటీ ప్రత్యక్ష నగదు బదిలీకి విస్తృత దృష్టితో దిశను నిర్ధారిస్తుంది. ప్రత్యక్ష నగదు బదిలీ విస్తృత విధానాలు, లక్ష్యాలు, వ్యూహాలను రాష్ట్ర స్థాయి కమిటీ నిర్ణయిస్తుంది. మరింత సమర్ధత, పారదర్శకత, జవాబుదారీ పెంపొందించే లక్ష్యాలను నిర్ధారిస్తుందిరాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అధ్యక్షతన ఆర్థిక శాఖ కార్యదర్శి, సాధారణ పరిపాలన శాఖ కార్యదర్శి, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ప్రత్యేక సీఎస్, పాఠశాల విద్యా శాఖ ముఖ్య కార్యదర్శి, ఉన్నత విద్యా శాఖ ముఖ్య కార్యదర్శి, గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి, మైనారిటీ సంక్షేమ శాఖ ప్రత్యేక సీఎస్, వైద్య, ఆరోగ్య శాఖ ముఖ్య కార్యదర్శి, కార్మిక శాఖ కార్యదర్శి, మహిళా శిశు సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి, ప్రణాళికా శాఖ కార్యదర్శి సభ్యులుగా ఉంటారు. ఐటీ శాఖ ముఖ్యకార్యదర్శి సభ్య కన్వీనర్‌గా ఉంటారు.ఎగ్జిక్యూటివ్ కమిటీ రాష్ట్ర స్థాయి కమిటీ నిర్ణయాల అమలుకు చర్యలు తీసుకుంటుంది. రాష్ట్ర స్థాయి కమిటీ నిర్ణయాలను నిరంతరం పర్యవేక్షిస్తుంది. ప్రభుత్వ లక్ష్యాలను చేరుకోవడానికి చర్యలు తీసుకుంటుంది.

# తెరపైకి లగ్జరీ కార్ల స్కాం

**హైదరాబాద్ :**

తెలంగాణలో మరో లగ్జరీ కార్ల స్కాం వెలుగు చూసింది. హైదరాబాద్‌లో బడా బాబులకు ఈడీ నోటీసులు అందాయి. లగ్జరీ కార్ల కొనుగోలుదారులపై ఈడీ నిఘా పెట్టింది. టాక్స్ చెల్లించని వ్యాపారులపై విచారణ నిర్వహించారు. కోట్ల విలువైన కార్లను బినామీ పేర్లతో కొనుగోలు చేసినట్లు ఈడీ అనుమానం వ్యక్తం చేసింది. లగ్జరీ కార్లు కొని వ్యాపారులు పన్నులు ఎగ్గొట్టారు. ఈ స్కాంలోనూ కేసినో కింగ్ గా ప్రసిద్ధి పొందిన చికోటి ప్రవీణ్ ప్రమేయం ఉన్నట్లుగా గుర్తించారు. చీకోటి ప్రవీణ్ తో పాటు నసీర్, మోసీన్ అనే వ్యక్తులకు ఈడీ నోటీసులు జారీ చేశారు. ఈ నెల 15వ తారీఖున చికోటి ప్రవీణ్‌ను ఈడీ విచారించునుంది.గతంలోనూ ఇలాంటి స్కాం వెలుగు చూసింది. విదేశీ రాయబారుల పేరుతో ఖరీదైన కార్లను దిగుమతి చేసుకొని పన్నులు ఎగ్గొడుతున్న వ్యవహారంపై ముంబై డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ అధికారులు 'ఆపరేషన్ మాంటేకార్లో' పేరుతో 2021లో దర్యాప్తు నిర్వహించారు. హైదరాబాద్ నగరానికి చెందిన చాలా మంది ముంబై ముఠా నుంచి కార్లు కొనుగోలు చేశారు. ఇవన్నీ టాక్సులు కట్టకుండా దిగుమతి చేసినవే. గడిచిన ఐదేళ్లలో ముంబై పోర్టుకు దిగుమతి అయిన 50 వరకూ కార్లలో చాలా మట్టుకు హైదరాబాద్ లో అమ్మారని డీఆర్ఐ అధికారులు కేసులు నమోదు చేశారు. కనీసం రూ.కోటిపైనే ధర ఉండే కార్లను ఎక్కువగా రాజకీయ నాయకులు వ్యాపారవేత్తలు సినీ తారలు కొనుగోలు చేస్తుంటారు. విదేశాల నుంచి తెప్పించే విలాసవంతమైన కార్లకు భారీగా పన్నులు చెల్లించాల్సిఉంటుంది. విలువపై 204 శాతం దిగుమతి సుంకం కింద చెల్లించాలి. అయితే దేశంలోని విదేశీ రాయబారులకు దీని నుంచి మినహాయింపు ఉంటుంది. దీన్ని తమకు అనుకూలంగా మలుచుకుంటున్నారు ఈ వాహనాలకు మారుమూల ప్రాంతాల్లో ఉన్న రవాణాశాఖ కార్యాలయాల్లో దళారుల్లో రిజిస్ట్రేషన్ చేయించేవారు. ఆ స్కాంకు ప్రస్తుతం .. చీకోటి ప్రవీణ్ కు నోటీసులు జారీ చేసిన స్కాంకు సబంధం ఉందేమో వెల్లడి కావాల్సి ఉంది. హైదరాబాద్‌లో లగ్జరీ కార్స్ కు.,. ముఖ్యంగా విదే శాల నుంచి దిగుమతి చేసుకున్న వాటికి కొదువలేదు. అయితే అవన్నీ టాక్సులు కట్టి దిగుమతి చేసుకున్నవేనా అన్నదానిపై సందేహాలు ఉన్నాయి. అందుకే లగ్జరీ కార్ల జాబితాను.. దగ్గర పెట్టుకుని ఈడీ అధికారులు దర్యాప్తు చేస్తున్నట్లుగా భావిస్తున్నారు. ఈ కేసులోనూ సంచలనాలు నమోదయ్యే అవకాశం ఉంది. చీకోటి ప్రవీణ్ ఇప్పటికే కేసినో వ్యవహారంలో పెద్ద ఎత్తున మనీ లాండరింగ్ కు పాల్పడినట్లుగా ఆరోపణలు ఉన్నాయి. తాజాగా ఆయనకు నోటీసులు జారీ చేయడంతో మొత్తం లెక్కలు బయటకు తెచ్చే అవకాశం ఉంది.

# తిరుమల ఘాట్ రోడ్లు, నడకదారుల్లో సామూహిక శ్రమదానం విజయవంతం

## పాల్గొన్న సుప్రీం కోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్‌వి.రమణ, టిటిడి ఈవో, కలెక్టర్, ఎస్పీ

**తిరుమల :**

తిరుమల ఘాట్ రోడ్లు, నడకదారుల్లో శనివారం ఉదయం టిటిడి చేపట్టిన సామూహిక శ్రమదాన కార్యక్రమం విజయవంతమైంది. ముందుగా ఉదయం 6 గంటలకు అలిపిరి వద్ద ప్రముఖులు, అధికారులు, ఉద్యోగులు సమావేశమయ్యారు. సుప్రీం కోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్‌వి.రమణ జెండా ఊపి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం 700 మందికి పైగా అధికారులు, ఉద్యోగులు, శ్రీవారి సేవకులు సెక్టార్ల వారీగా తమకు కేటాయించిన ప్రదేశాల్లో శ్రమదానం కార్యక్రమంలో పాల్గొన్నారు. సుప్రీం కోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్‌వి.రమణ, టిటిడి ఈవో ఎవి.ధర్మారెడ్డి డౌన్ ఘాట్ రోడ్డులోని ఏడో మైలు ఆంజనేయస్వామివారి ఆలయం నుండ కొంతదూరం శ్రమదానం చేశారు. జిల్లా కలెక్టర్ వెంకటరమణారెడ్డి అలిపిరి టోల్‌గేట్ వద్ద శ్రమదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీటీడీ చేపట్టిన శ్రమదానం కార్యక్రమంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు. శ్రమదానం కార్యక్రమంలో అందరినీ భాగస్వాములను చేసి నిరంతరం కొనసాగించాలని కోరారు. వంద మంది రెవెన్యూ సిబ్బందితో అలిపిరి టోల్ గేట్ నుండి రోడ్డుకు ఇరువైపులా ప్లాస్టిక్ వ్యర్థాలను ఇతర వ్యర్థాలను తొలగించినట్లు తెలిపారు. స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ సలహాదారు డా. జయప్రకాష్ సాయి అలిపిరి మార్గంలో 15వ కి.మీ నుండి 12వ కి.మీ వరకు శ్రమదానంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తిరుమల ఘాట్ రోడ్లలో శ్రమదానం కార్యక్రమం బృహత్తరమైనదన్నారు. రెండు ఘాట్ రోడ్లు, నడకదారుల్లో ప్లాస్టిక్ వ్యర్థాలను పడేయకుండా భక్తుల్లో అవగాహన పెంచాలని సూచించారు. పర్యావరణహితం కోసం చేపట్టిన ఈ కార్యక్రమంలో భక్తులను కూడా భాగస్వాములను చేయాలన్నారు. అదేవిధంగా, జెఈవో సదా భార్గవి డౌన్ ఘాట్ రోడ్డులో, జెఈవో వీరబ్రహ్మం అప్ ఘాట్ రోడ్డులో, మున్సిపల్ కమిషనర్ హరిత, వారి సిబ్బంది మోకాలిమెట్టు వద్ద, ఎస్పీ పరమేశ్వరరెడ్డి, సివిఎస్వో నరసింహ కిషోర్, వారి సిబ్బంది అలిపిరి నడకమార్గం వద్ద, ఎస్వీబీసీ సిఈవో షణ్ముఖ్ కుమార్ శ్రీవారిమెట్టు మార్గంలో శ్రమదానం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టిటిడి న్యాయాధికారి వీర్రాజు, ఎఫ్ఎసిఎఓ బాలాజి, సిఈ నాగేశ్వరరావు, సిఏఓ శేషశైలేంద్ర ఇతర విభాగాధిపతులు, టిటిడి ఉద్యోగులతో పాటు తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్, కలెక్టరేట్, ఎస్పీ కార్యాలయ సిబ్బంది, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ సిబ్బంది, శ్రీవారి సేవకులు పాల్గొన్నారు.

# ప్రగతి భవన్, రాజ్ భవన్ సద్దుమణిగినట్టేనా...

**హైదరాబాద్ :**

తెలంగాణ గవర్నర్ తమిళసైకు రాష్ట్ర ప్రభుత్వానికి మధ్య ఉన్న దూరం చెరిగిపోయి, వివాదాలు కొలిక్కి వచ్చినట్లు కనిపిస్తున్నాయి. కొద్ది రోజుల క్రితం తెలంగాణ అసెంబ్లీలో బడ్జెట్ సమావేశాల సందర్భంగా శాసనసభకు గవర్నర్ ప్రసంగించారు. అంతకు ముందు రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో అమోదించిన బిల్లులను గవర్నర్ అమోదించకుండా తన వద్దే ఉంచుకోవడంపై తెలంగాణ ప్రభుత్వం సుప్రీం కోర్టును ఆశ్రయించింది. సుప్రీం కోర్టులో ఈ వ్యవహారం చర్చకు వచ్చిన సమయంలో గవర్నర్ కొన్ని బిల్లులకు అమోదం తెలపడంతో పాటు మరికొన్నింటిని వెనక్కి తిప్పి పంపారు. మరికొన్నింటిని న్యాయసమీక్షకు పంపారు. పెండింగ్ బిల్లులపై గవర్నర్ కార్యాలయం చర్యలు తీసుకోవడంతో సుప్రీం కోర్టు కూడా విచారణ లేకుండానే వివాదాన్ని ముగించింది. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వ వైఖరిలో కూడా మార్పు వచ్చినట్టు కనిపిస్తోంది. గురువారం భద్రాచలంకు రాష్ట్ర గవర్నర్ తమిళ సై సౌందర్ రాజన్ వెళ్లారు.బేగంపేట ఎయిర్ పోర్ట్ నుంచి హెలికాప్టర్‌లో భద్రాచలం వెళ్లారు. భద్రాచలం శ్రీ సీతారామ చంద్ర స్వామిని దర్శించుకుని భద్రాచలంలోని శ్రీ కృష్ణ మండపంలో హెల్త్ అవేర్ నెస్ కార్యక్రమంలో పాల్గొన్నారు. భద్రాచలం లోని గిరిజన అభ్యుదయ భవన్ కు వెళ్లేందుకు అధికారులు ఏర్పాట్లు చేశారు. భద్రాచలంలో గిరిజనులతో ముఖాముఖి కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. గత కొంత కాలంగా గవర్నర్ పర్యటనలకు ప్రత్యేక ఏర్పాట్లు చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తోంది. కొద్ది నెలల క్రితం జరిగిన భద్రాచలం సీతారాము కల్యాణోత్స వాలకు సైతం గవర్నర్ వాహనంలోనే వేడుకులకు హాజరయ్యారు. ఇతర జిల్లాల పర్యటనలు, అధికారిక కార్యక్రమాలకు హాజరయ్యేందుకు కార్లలోనే ప్రయాణించారు. రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరినా హెలికాప్టర్ సమకూర్చలేదని గతంలో ఆరోపించారు. గవర్నర్ వ్యవహార శైలితోనే ప్రభుత్వం కూడా సహాయ నిరాకరణ చేసిందనే ప్రచారం జరిగిందిఇటీవలి కాలంలో రాష్ట్ర ప్రభుత్వ వైఖరిలో మార్పు వచ్చినట్లు కనిపిస్తోంది. ఎన్నికలు సమీపిస్తున్న సమయంలో గవర్నర్‌తో అనవసర వివాదాలతో సమయం వృధా చేయడంపై ప్రభుత్వ పెద్దలు పునరాలోచన చేసినట్లు తెలుస్తోంది. గవర్నర్ కార్యాలయానికి రాష్ట్ర ప్రభుత్వం నుంచి మునుపటి మాదిరి సహాయ సహకారాలు అందించేందుకు సిద్ధమైనట్లు ప్రచారం జరుగుతోంది. రాజ్‌భవన్‌తో ఘర్షణ వైఖరి వల్ల సమయం వృధా కావడం తప్ప ఎలాంటి ఫలితం ఉండదని గ్రహించడంతోనే సామరస్య వైఖరి అవలంబిస్తున్నట్లు తెలుస్తోంది. ఎన్నికలకు ముందు ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకోవాలన్నా, విధాన పరమైన నిర్ణయాలను శాసనసభలో ప్రకటించి వాటిని బిల్లుల రూపంలో గవర్నర్‌కు పంపి అమోదింప చేసుకోవాలన్నా ఘర్షణ వైఖరితో అసాధ్యమని గుర్తించారు. అదే సమయంలో గవర్నర్ సొంతంగా నిర్ణయాలు తీసుకునే పరిస్థితి లేదని గుర్తించడంతో మునుపటిలా సహాయ సహకారాలు అందించాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. అందులో భాగంగానే గవర్నర్ పర్యటనలకు హెలికాప్టర్లు సమకూరుస్తున్నట్లు తెలుస్తోంది.

# మతతత్వం ఓడింది..లౌకిక వాదం గెలిసింది

## కర్ణాటక ఎన్నికల ఫలితాలపై సిపిఐ జిల్లా కార్యదర్శి తాటిపాక మధు

**రాజమండ్రి :**

బిజెపి హటావో దేశ్ బచావో బిజెపి ను సాగనపుదాం దేశాన్ని కాపాడుకుందాం అని సిపిఐ జాతియ సమితి పిలుపును కర్ణాటక ప్రజలు అమలు చేయడం బిజెపి మతతత్వ రాజకీయాలకు బుద్ధి చెప్పి లౌకికవాదం కాపాడినందుకు కర్ణాటక ప్రజలకు ధన్యవాదములు తెలియజేస్తున్నట్లు సిపిఐ జిల్లా కార్యదర్శి తాటిపాక మధు తెలిపారు కర్ణాటక ఎన్నికల ఫలితాలు సందర్భంగా అయన ఒక ప్రకటన విడుదల చేశారు మధు మాట్లాడుతూ ఒక ఎన్నికల సభలో దేశ ప్రధాని జై భజరంగ్ దళ్ పిలుపునిచ్చాడంటే ఈ దేశాన్ని ఆయా రాష్ట్రాలను బిజెపి ఎటువైపు తీసుకెళ్తుందో కర్ణాటక ప్రజలు అర్థం చేసుకున్నారని ఆయన అన్నారు భారత రాజ్యాంగం ,ఫెడరల్ లౌకిక వ్యవస్థ పై ప్రమాణం చేసి పాలిస్తున్న మోడీ ఉగ్రవాదులతో సమానమైన జై భజరంగ్ దళ్ ను కీర్తించడం కర్ణాటక ప్రజలు అసహ్యం చుకున్నారని మధు తెలిపారు కర్ణాటక ఎన్నికల ఫలితాలు చూసిన చూసైనా జగన్ చంద్రబాబు పవన్ మారాలని మధు కోరారు ప్రత్యేక హోదా విషయంలో కాకినాడ సభలో ఆనాడు పవన్ కళ్యాణ్ పాచిపోయిన లడ్డు ఇస్తారా అడిగి నేడు ఆ పాచిపోయిన బిజెపితో అంటకలపడం దారుణం అన్నారు పవన్ కళ్యాణ్ కు యువత పెద్ద ఎత్తున ఫాలోయింగ్ ఉందని ఒక సామాజిక వర్గం ఆయనతో ఉందని అటువంటి పవన్ కళ్యాణ్ బిజెపి వ్యతిరేకంగా పోరాట చేయకపోవడం దారుణం అన్నారు రాష్ట్రంలో ఐదు కోట్ల ప్రజల ఆకాంక్షలను నాశనం చేస్తున్న బిజెపితో వచ్చే ఎన్నికల్లో పొత్తు ఉంటామని పవన్ కళ్యాణ్ చెప్పడం దుర్మార్గం అన్నారురాష్ట్రానికి తీవ్ర అన్యాయం చేస్తున్నా కేంద్రంపై జగన్మోహన్ రెడ్డి నోరు మెదపకపోవడం అన్యాయం అన్నారు పార్లమెంట్ సీట్లు ఎక్కువ స్థానాలు ఇస్తే రాష్ట్ర హక్కులపై మోడీ మెడ వంచితానని చెప్పిన జగన్ తాను మెడలు వంచి వంగి వంగి మోడీకి దండం పెట్టడం సరిపోతుందన్నారు గతంలో మోడీ వల్ల దేశం తిరోగమనవైపు వెళుతుందని చెప్పిన చంద్రబాబు నేడు వచ్చే ఎన్నికల్లో తన అవకాశవాద రాజకీయాల కోసం మోడీ విజనరీ బాగుందని చెప్పడం హాస్యాస్పదంగా ఉందని మధు అన్నారు కావున ఈ ముగ్గురు నేతలు కర్ణాటక ప్రజలను చూసి బుద్ధి తెచ్చుకుని రాష్ట్ర హక్కుల కోసం విశాఖ ఉక్కు పరిరక్షణ కోసం ప్రత్యేక హోదా కోసం కమ్యూనిస్టులతో కలిపి పోరాటానికి సిద్ధం కావాలని మధు పిలుపునిచ్చారు

# ఆర్మూరు బరి కోసం నేతల పోటీ

**నిజామాబాద్ :**

సాధారణ ఎన్నికలకు ఇంకా 6 నెలల సమయంలో ఉన్నప్పటికీ... ప్రధాన పార్టీల్లో రాజకీయంగా హీట్ మొదలైంది. ఎన్నికలకు అంతర్గతంగా ఎవరికి వారే సమాయత్తమవుతున్నారు. ఆయా ప్రధాన పార్టీల్లో ఆశావహులు ఇప్పటి నుంచే ప్రయత్నాలు ముమ్మరం చేశారు. పార్టీలో లేని పారిశ్రామిక వేత్తలు కూడా ఈ సారి ఉమ్మడి జిల్లాలో కొందరు బరిలో దిగేందుకు రెడీ అవుతున్నారు. అయితే ఆర్మూర్ నియోజకవర్గం బీజేపీలో కొత్త పేర్లు కూడా తెరపైకి వస్తున్నాయి. గత ఎన్నికల్లో ఆర్మూర్ బీజేపీ అభ్యర్థిగా వినయ్ రెడ్డి పోటీ చేసి జీవన్ రెడ్డి మీద ఓడిపోయారు. ఈ సారి కూడా టికెట్ తనకే వస్తుందన్న నమ్మకంతో ఉన్నారు వినయ్ రెడ్డి. గత పార్లమెంట్ ఎన్నికల్లో అరవింద్ విజయంలో వినయ్ రెడ్డి కూడా కీలక పాత్ర పోషించారు. ఆర్మూర్ నుంచి ఎంపీ ఎన్నికల్లో బీజేపీకి మంచి ఓట్లు వచ్చాయి.ఆర్మూర్ నియోజకవర్గంలో బీజేపీని బలోపేతం చేయటంలో వినయ్ రెడ్డి బాగానే కష్టపడ్డారని చెప్పుకుంటారు క్యాడర్. వినయ్ రెడ్డికి అక్కడ ఫాలోయింగ్ కూడా ఉంది. అయితే వినయ్ రెడ్డి ఆర్మూర్ లోకల్ కావటం కూడా అతనికి కలిసోచ్చే అంశం. ఇప్పటి వరకు ఆర్మూర్ స్థానికులు ఎవరూ పోటీ చేయలేదు. అయితే, గత కొన్ని రోజులుగా వినయ్ రెడ్డికి, ఎంపీ అరవింద్ మధ్య బేదాభిప్రాయాలు ఉన్నాయన్న ప్రచారం ఉంది. ఎంపీ అరవింద్ వినయ్ రెడ్డికి ప్రాధాన్యం ఇవ్వటం తగ్గించారని పార్టీలో గుసగసలు వినిపిస్తున్నాయి. కానీ వినయ్ రెడ్డి మాత్రం ఆర్మూర్ లో పార్టీ కార్యక్రమాలు చేసుకుంటూ పోతున్నారు. అయితే ఈ సారి ఎంపీ అరవింద్ పార్లమెంట్ కు కాకుండా అసెంబ్లీకి వెళ్లాలని అనుకుంటున్నారన్న ప్రచారం కూడా ఉంది. ఎంపీ క్యాంపు కార్యాలయం కూడా ఆర్మూర్ లో ఏర్పాటు చేసుకున్నారు. ఎంపీ మనసంతా ఆర్మూర్ నియోజకవర్గంపై ఉన్నట్లు చెప్పుకుంటున్నారు. ఆర్మూర్ లో మున్నూరు కాపు సామాజిక వర్గం ఓట్లు ఎక్కువగా ఉంటాయి. అరవింద్ కూడా అదే సామాజిక వర్గం కావటంతో ఆర్మూర్ నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేయాలన్న ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. మరోవైపు ఆర్మూర్ నియోజకవర్గం అంకాపూర్ కు చెందిన పైడి రాకేష్ రెడ్డి పారిశ్రామిక వేత్త. గత కొద్ది రోజులుగా పైడి రాకేష్ రెడ్డి రాజకీయ రంగ ప్రవేశం చేస్తున్నారన్న ప్రచారం జరుగుతోంది. పలు సందర్భాల్లో ఆయన ప్రజా సేవ చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు చెప్పుకొస్తున్నారు. అయితే రాకేష్ రెడ్డి బీజేపీ ఢిల్లీ పెద్దలతో టచ్ లో ఉన్నారన్న ప్రచారం జోరందుకుంది. త్వరలోనే బీజేపీలోకి చేరుతారన్న వార్తలు గుప్పుమం టున్నాయి. ఆర్మూర్ అసెంబ్లీ టికెట్ తనకు ఇస్తే పార్టీలో చేరేందుకు పైడి రాకేశ్ రెడ్డి సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఒకింత రాకేశ్ రెడ్డికి ఢిల్లీ బీజేపీ పెద్దలు టికెట్ హామీ కూడా ఇచ్చారన్న ప్రచారం కూడా జరుగుతోందిఅంటే ఆర్మూర్ బీజేపీలో టికెట్ కోసం ట్రయాంగిల్ వార్ నడుస్తోందన్నమాట. మొదట్నుంచి ఆర్మూర్ టికెట్ పై ఆశలు పెట్టుకుంటూ పార్టీ కార్యక్రమాలు చేసుకుంటూ ఉన్నారు వినయ్ రెడ్డి. మరోవైపు ఈ సారి ఆర్మూర్ నుంచే బరిలోకి ఎంపీ అరవింద్ ఉంటారన్న మరో ప్రచారం.. కొత్తగా రాకేష్ రెడ్డి పేరు తెరపైకి రావటం.. ఆర్మూర్ బీజేపీ క్యాడర్ ను కన్ఫ్యూజన్ లోకి నెట్టేస్తోంది. ఆర్మూర్ టికెట్ ఎవరికి దక్కనుందో చూడాలి మరి.

# రాహుల్ కు రేవంత్ ఆఫర్

**హైదరాబాద్:**

ప్రపంచ ప్రఖ్యాత ఆస్కార్ అవార్డును గెలుచుకున్న 'నాటు నాటు' పాట పాడిన తెలంగాణ యువకుడు రాహుల్ సిప్లిగంజ్‌కు టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి నజరానా ప్రకటించారు. రాహుల్ కు రూ.10 లక్షల నగదు బహుమతిని ప్రకటించారు. సికింద్రాబాద్, బోయిన్ పల్లిలో రాజీవ్ గాంధీ యూత్ ఆన్‌లైన్ క్విజ్ కాంపిటిటేషన్ జరిగింది. ఈ రాజీవ్ గాంధీ ఆన్ లైన్ క్విజ్ కాంపిటేషన్ ప్రోగ్రామ్ ప్రారంభానికి రాహుల్ సిప్లిగంజ్ ముఖ్య అతిథిగా వచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడిన రేవంత్ రెడ్డి.. తెలంగాణ యువతలో మేధో సంపత్తిని బయటికి తెచ్చేందుకు ఈ క్విజ్ ఏర్పాటు చేశారని చెప్పారు.ఈ ప్రోగ్రాం ప్రారంభానికి రాహుల్ అతిథిగా వచ్చారని, జూన్ 2న జరిగే క్విజ్ ప్రోగ్రాంలో బహుమతులు ఇవ్వడానికి ప్రియాంక గాంధీ వస్తారని చెప్పారు. ఆ రోజు రాహుల్ సిప్లిగంజ్‌కు పెద్ద ఎత్తున సన్మానం చేస్తామని చెప్పారు. ఇవాళ రాహుల్ సిప్లిగంజ్ వచ్చినప్పుడు ఏర్పాట్లు చేయకపోవడం బాధాకరమని అన్నారు .పేద కుటుంబం నుంచి సినీ పరిశ్రమకు వచ్చి ఆస్కార్ అవార్డు గెలుచుకునే స్థాయికి వెళ్లిన రాహుల్ సిప్లిగంజ్ ను రాష్ట్ర ప్రభుత్వం సన్మానిస్తుందని అనుకున్నానని అన్నారు. కానీ సన్మానం చేయకుండా నిరాశకు గురి చేసిందని అన్నారు. రాహుల్ సిప్లిగంజ్ కి కాంగ్రెస్ పార్టీ తరపున 10 లక్షల రూపాయల నగదు బహుమతిని ఇస్తామని ప్రకటించారు.

## విశ్వ వ్యాప్త జ్ఞానానికి ప్రతీక శ్రీ శ్రీ రవి శంకర్

**కాకినాడ**

ఆధ్యాత్మిక, మానవసేవ రంగాలలో విశ్వవ్యాప్తంగా కృషి చేస్తున్న శ్రీ శ్రీ రవిశంకర్ గురూజీ విశ్వవ్యాప్తి జ్ఞానానికి ప్రతీక అని ఆర్ట్ ఆఫ్ లివింగ్ ప్రతినిధి యు. సూర్యప్రకాశసం పేర్కొన్నారు. సర్పవరం జంక్షన్ లో ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఆధ్వర్యంలో శ్రీ శ్రీ రవిశంకర్ గురూజీ జన్మదినోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1956 మే 13న తమిళనాడులో శ్రీశ్రీ రవిశంకర్ గురూజీ జన్మించారని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఆధ్యాత్మికత పై ఆచరణాత్మక, అనుభవ పూర్వక కోర్సులను ఆయన ప్రారంభించారని అన్నారు. విద్య, మానవసేవరంగాల్లో సేవలు అందించడానికి గాను 1981లో ఆర్ట్ ఆఫ్ లివింగ్ అనే స్వచ్ఛంద సంస్థను స్థాపించి 152 దేశాలలో సేవలు అందిస్తున్నారని అన్నారు. ప్రజలలో మానవతా విలువలను తిరిగి పాదుగోల్పడం, స్వయం సమృద్ధి, స్వయం చాలిత అభివృద్ధి పథకాలను అమలు చేయడం ఈ సంస్థ లక్ష్యాలని సూర్య ప్రకాశం తెలిపారు. అనంతరం పేద మహిళలకు నిత్యవసర సరుకులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ నరేష్ కుమార్, అడబాల రత్న ప్రసాద్, రేలంగి బాపిరాజు, రవిశంకర్ పట్నాయక్, రాజా తదితరులు పాల్గొన్నారు.

## ఏటీఎంలో చోరీ

**రంగారెడ్డి**

రంగారెడ్డి జిల్లా కూకట్పల్లి హౌసింగ్ బోర్డ్ లోని బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర ఎటిఎంలో శనివారం తెల్లవారుజామున 3 గంటల ప్రాంతంలో చోరీ జరిగింది. నిందితులను బాలానగర్ సిసిఎస్ పోలీసులు నిందితుడిని పట్టుకున్నట్టు సమాచారం. వారినుంచి రూ. ఐదు లక్షల నగదు స్వాధీనం చేసుకున్నట్లు తెలిసింది. ఈ ఘటనపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. వివరాలు తెలియాల్సి ఉంది

## ఐలాపూర్ లో అక్రమ కట్టడాల కూల్చివేత

**సంగారెడ్డి**

సంగారెడ్డి జిల్లా అమీన్ పూర్ మండలం లోని ఐలాపూర్ తాండ, ఐలాపూర్ గ్రామ పంచాయితీల పరిధిలలో అక్రమంగా నిర్మించిన గృహ సమూదాయలను జేసిబి, హిటాచి లతో కూల్చివేతలు ప్రారంభించారు. తెల్లవారు జామునుంచే కూల్చివేతల పర్వం మొదలైంది పకడ్బందీగా అక్రమనిర్మాణాలను రెవెన్యూ అధికారులు. కూల్చివేస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న రెవెన్యూ సిబ్బందితో కలిసి భారీగా మోహరించిన పోలీసు బందోబస్తు మధ్య కూల్చివేతలను చేపడుతున్నారు. సర్వే నంబర్ 12లోని అక్రమ నిర్మాణాలను, ఐలాపూర్ తాండలోని ఇళ్లను కూడా కూల్చివేస్తున్నట్లు అధికారులు తెలిపారు.

## వ్యక్తి ఆత్మహత్య

**కుత్బుల్లాపూర్**

జీడిమెట్ల పిఎస్ పరిధిలో ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడు. చింతల్ లో నివాసం ఉండే శివగణేష్(23) జీవితంమీద విరక్తి చెంది ఇంట్లో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఉరివేసుకున్నపుడు శివగణేష్ చేతులు కాళ్ళు కట్టివేసి ఉన్నాయని, పోస్ట్ మార్టం రిపోర్ట్ వస్తేకాని పూర్తివివరాలు తెలుస్తాయని పోలీసులు అంటున్నారు.

## ఐకెపి సెంటర్ లో రైతు మృతి

**నల్గొండ**

నల్లగొండ జిల్లా కట్టంగూరు మండలం ఈదులూరు గ్రామంలో గుయ్యం ఎల్లయ్య(52) అనే రైతు నెల రోజుల క్రితం ఐకెపి సెంటర్లో ధాన్యం పోశాడు. మధ్యాహ్నం సమయంలో వడ్ల కుప్ప వద్దనే అకస్మాత్తుగా మృతి చెందాడు. చనిపోయిన రైతు కుటుంబాన్ని ఆదుకోవాలని ఐకెపి సెంటర్లో గ్రామస్తులు ఆందోళన చేశారు. రోడ్డుపై బైఠాయించి ధర్నా నిర్వహించారు. నెల రోజులకు పైగా ఐకెపి సెంటర్ లో ఉన్న వడ్ల కుప్ప వద్ద కాపలా కాస్తున్నాడని,ఎండకు తట్టుకోలేకపోయాడని మృతుని భార్య ఆవేదన వ్యక్తం చేసింది.రోజు ఐకెపి సెంటర్ చుట్టూ తిరిగేవాడని వడ్ల రాశి వద్దనే ఎండకు తట్టుకోలేక అస్వస్థతకు గురై చనిపోయాడని మృతుని బంధువులు తెలిపారు.ధాన్యం ఎప్పుడు కొంటారు తెలియని పరిస్థితి ఉందని ఎవరు పట్టించుకోలేదని వారు వాపోయారు. ప్రభుత్వం ఆదుకోవాలని వారు కోరారు.

## మత్తు ఇంజెక్షన్లు స్వాధీనం

**విశాఖపట్నం**

విశాఖ నగరంలో టాస్క్ ఫోర్స్ పోలీసులు భారీగా మత్తు ఇంజెక్షన్లు పట్టుకున్నారు. అల్లిపురం లో మత్తు ఇంజెక్షన్లు,గంజాయి అమ్ముతున్న ముగ్గురు యువకులను రెడ్ హ్యాండ్ గా పట్టుకున్నారు. నిందితుల నుండి ఇంజెక్షన్లు,గంజాయి స్వాధీనం చేసుకున్నారు. సామాగ్రిని, నిందితులను టూ టౌన్ పోలీసులకు అప్పగించారు.

## రిషికొండకు మరో ఘనత

**విశాఖపట్నం**

ఘన కీర్తిని సొంతం చేసుకున్న విశాఖ రుషికొండ బీచ్ మరో ఘనతను సాదించింది.బ్లూఫాగ్ సర్టిఫికెట్ పొంది ప్రపంచ దేశాల్లో అత్యంత సుందర తీరంగా ప్రత్యేక గుర్తింపు సాదించుకున్న ఈ సాగర తీరంలో బ్లూ ఫ్లాగ్ హోస్టింగ్ అధికారుల సమక్షంలో అట్టహాసంగా జరిగింది.విశాఖ సాగరతీరానికి మణిహారం,ప్రకృతి రమణీయతకు కేరాఫ్ గా ఉన్న రుషికొండ బీచ్ అంతర్జాతీయ గుర్తింపు పొందడమే కాకుండా బ్లూఫాగ్ సర్టిఫికెట్ ను రుషికొండ బీచ్ దక్కించుకుంది.

# కర్ణాటక ఎఫెక్ట్... తెలంగాణ బీజేపీలో టెన్షన్

**హైదరాబాద్ :**

దక్షిణాదిలో బీజేపీ అధికారంలో ఉన్న ఏకైక రాష్ట్రం కర్ణాటక ఇప్పుడు కమలనాథుల చేజారిపోయింది. కర్ణాటక పోయింది సరే..! కానీ, ఈ ఓటమి ఎఫెక్ట్... పక్కనే ఉన్న తెలంగాణ రాష్ట్రం, అందులోనూ ఈ ఏడాదే ఎన్నికలు జరగనుండటంతో కర్ణాటక ఎన్నికల ఫలితం ఇక్కడ ఎలా ఉంటుందన్నదే ఆసక్తికరంగా మారింది. ఎందుకంటే.. దక్షిణాదిలో కర్ణాటక తరువాత బీజేపీ బలంగా ఉంది తెలంగాణలోనే.. కర్ణాటకలో మళ్లీ అధికారంలోకి వచ్చి.. మిషన్ తెలంగాణ అమలు చేద్దామనుకున్న ఢిల్లీ పెద్దలకు ఈ రిజల్ట్స్ చేదు విషయమే అని చెప్పుకోవచ్చు.. ఓవరాల్ గా కర్ణాటక ఎలక్షన్స్ రిజల్ట్స్ ఎఫెక్ట్ వల్ల తెలంగాణ బీజేపీకి వచ్చే కొత్త సమస్య ఏంటన్న వివరాలపై ఓ లుక్కేయండి. కర్ణాటకలో విజయం సాధించి ఉంటే.. ఇక నెక్ట్ టార్గెట్ తెలంగాణే అని బీజేపీ ప్రాజెక్ట్ చేసుకునే వాళ్లు. తెలంగాణలోని కార్యకర్తలు, లీడర్లు కూడా చాలా బలంగా పని చేసేవారు. కానీ, ఇప్పుడా అవకాశం లేదు. ఎంతో కొంత సందిగ్ధత నెలకొంటుంది. బీఆర్ఎస్ (ఃఖీూ) కు దీటైన ప్రత్యామ్నాయం తామే అని బీజేపీ చెప్పుకుంటోంది. కానీ, క్షేత్రస్థాయిలో ఆ పరిస్థితి లేదు. 119 సీట్లలో పోటీ ఏమోగానీ, పట్టుమని 70 సీట్లలో కూడా బీజేపీ గట్టి పోటీ ఇవ్వలేదు అన్నది రాజకీయ విశ్లేషకుల అంచనా. ఈ నేపథ్యంలో ఆపరేషన్ కమలంతో ఇతర పార్టీలోని పెద్ద నేతలను తీసుకోవాలని ప్లాన్ చేస్తున్నారు. కానీ, కర్ణాటక ఫలితాలో బీజేపీ లోకి రావాలనుకునే లీడర్లు కూడా వెనకడుగు వేసే ప్రమాదం ఉంది. బీజేపీలో రావడానికి సిద్ధంగా ఉన్న పొంగులేటి శ్రీనివాస్, జూపల్లి కృష్ణారావులు కూడా పునరాలోచించే అవకాశం ఉంది. కర్ణాటకలోనూ బీజేపీ మతం కార్డు పనిచేయలేదు. ఇక తెలంగాణలోనూ పని చేస్తుందన్నది అనుమానమే. ఎందుకంటే.. ఈ రాష్ట్రంలో కులం, మతం ఆధారంగా ఓట్లు పడినట్లు చరిత్రలో లేదు. ప్రాంతీయతత్వాన్ని బలంగా నమ్మె తెలంగాణ ఓటర్లు.. మతం ఆధారంగా ఓట్లు వేస్తారనుకోవడం జోకే అవుతుందన్నది రాజకీయ విశ్లేషకుల అంచనా. సో.. కర్ణాటక ఎఫెక్ట్ తో ఇక్కడ మతం పేరుతో ఓట్లు రాబట్టలేమో అన్న సందిగ్ధత బీజేపీలో నెలకొంటుంది. బీఆర్ఎస్ తరువాత రాష్ట్రంలో బలంగా ఉన్న పార్టీ కాంగ్రెస్. కానీ, అందులోని లీడర్లే గ్రూప్ రాజకీయాలతో కొట్లాడుతున్నారు కానీ క్యాడర్ అలాగే ఉంది. కర్ణాటక ఎన్నికల్లో డీకే శివకుమార్, సిద్ధరామయ్యలు కలిసి పని చేస్తే.. విజయం వరించింది. సో.. అదే ఫార్ములాతో తెలంగాణ కాంగ్రెస్ లీడర్లు కలిసికట్టుగా ఎన్నికలకు సిద్ధమైతే.. బీఆర్ఎస్ ను ఎదుర్కొనే బలమైన పార్టీగా మారుతుంది. రాహుల్ గాంధీ కూడా ఈ రాష్ట్రంపై ప్రత్యేక దృష్టి పెట్టవచ్చు. క్యాడర్ లో జోష్ రావొచ్చు. ఒకవేళ ఇదే జరిగితే జనాలు బీఆర్ఎస్ కు ప్రత్యామ్నాయంగా కాంగ్రెస్ కు గుర్తిస్తే.. బీజేపీ అధికారంలోకి రావడం ఏమో గానీ.. సెకండ్ ప్లేస్ కూడా మిస్ అయ్యే ప్రమాదముంది. ఇలా కర్ణాటక ఎన్నికల ఫలితాలు తెలంగాణ బీజేపీపై గట్టిగా ప్రభావం చూపే అవకాశం ఉంది. మరీ.. ఈ చేదు ఫలితాన్ని దిగమింగి.. ఢిల్లీ పెద్దలు, తెలంగాణ బీజేపీ నేతలు ఎలాంటి ప్లాన్స్ తో ముందుకు వెళ్తారన్నది ఆసక్తికరంగా మారింది.

# కాంగ్రెస్ కు లింగాయత్ ల పట్టు

**బెంగళూరు :**

అనుకున్నట్టుగానే కర్ణాటకలో కాంగ్రెస్ అధికారం చేజిక్కించుకుంది. తాము మళ్లీ గెలుస్తామని ఎన్నో అంచనాలు పెట్టుకున్న బీజేపీకి నిరాశే ఎదురైంది. అయితే కర్ణాటక ఎన్నికల్లో బీజేపీ ఆశలకు గండి కొట్టింది మాత్రం కచ్చితంగా లింగాయత్‌లేకర్ణాటకలో ఎప్పుడు ఎన్నికలు జరిగినా లింగాయత్‌లపైనే అందరి చూపు ఉంటుంది. ఆ స్థాయిలో వారు కన్నడ నాట నిర్ణయాత్మక శక్తిగా ఎదిగారు. ముఖ్యంగా ఉత్తర కర్ణాటకలోని ముంబై కర్ణాటక, హైదరాబాద్ కర్ణాటక ప్రాంతాల్లో లింగాయత్‌లే డిసైడింగ్ ఫ్యాక్టర్. ఆ ఏరియాలోని 13 జిల్లాల్లో దాదాపు 90 నియోజకవర్గాలలోని గెలుపు ఓటములను సాధించేది వారే. అయితే గత 20 ఏళ్లుగా వారు బీజేపీకి మద్దతు ఇస్తూ వస్తున్నారు. గత ఎన్నికల్లో కూడా బిజేపి వారి మద్దతుతోనే 52సీట్లను గెలుచుకుంది. గత కొన్నేళ్లుగా లింగాయత్‌లలో పలుకుబడి ఉన్న యడ్యూరప్పను బీజేపీ అగ్రనేతలు చిన్న చూపు చూస్తున్నారని..తమను అవమానిస్తున్నారనే అభిప్రాయం వారిలో ఏర్పడింది. అదే సామాజిక వర్గానికి చెందిన మాజీ ముఖ్యమంత్రి జగదీష్ శెట్టర్ కూడా చివరి క్షణంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ పరిణామాలను నిశితంగా గమనిస్తున్న వీర శైవ లింగాయత్ ఫోరం ఈ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు మద్దతు పలుకుతున్నట్టు లేఖ విడుదల చేసింది. దీంతో కంగుతిన్న బీజేపీ నేతలు వారిని ప్రసన్నం చేసుకోవడానికి చాలా రకాలుగా ప్రయత్నించినా ఫలితం లేక పోయింది. తమకు ఎప్పటి నుంచో అండగా ఉన్న ఉత్తర కర్ణాటక ప్రాంతంలో సీట్లను గెలుచుకోవడంలో బీజేపీ వెనక పడింది. రాష్ట్ర జనాభాలో 17శాతం వరకూ ఉన్న లింగాయత్‌లకే సీఎం పదవి ఇస్తామనే హామీని బీజేపీ నాయకత్వం ఇవ్వలేకపోయింది. ఎన్నికల ఫలితాల తర్వాతే సీఎం ఎవరనేది చెబుతామనడం కూడా ఆ సామాజిక వర్గం కాంగ్రెస్‌కు మద్దతు పలకడానికి కారణమైంది అంటున్నారు ఎనలిస్ట్‌లుసరిగ్గా కర్ణాటక ఎన్నికల్లో లింగాయత్‌లు చూపే ప్రభావమే ఏపీలో కాపులు కూడా చూపిస్తూ ఉంటారు. వారి లాగే కాపులు దాని అనుబంధ వర్గాల జనాభా కూడా 18శాతం పైనే ఉంటుంది అని గణాంకాలు చెబుతున్నాయి. అయితే వారు ఎప్పటి నుంచో కోరుకుంటున్న సీఎం సీట్ మాత్రం అందని ద్రాక్షగానే మిగిలింది. ఉమ్మడి ఆంధ్రలో ప్రజారాజ్యం ప్రయోగం విఫలం అయ్యాక వారి డిమాండ్ మరింత పెరిగింది. రాష్ట్ర విభజన తరువాత వారు జనసెన వైపు చూసినా 2014 ఎన్నికల్లో జనసేన పోటీ చెయ్యక పోవడంతో వారు టీడీపీకి మద్దతు పలికారు. కానీ వారికి రిజర్వేషన్ కల్పిస్తానన్న చంద్రబాబు ఎన్నికల ముందు 5శాతం రిజర్వేషన్ కల్పిస్తూ తీర్మానం చేసినా దాన్ని కేంద్రం తోసి పుచ్చింది. దాంతో 2019 ఎన్నికల్లో కాపులు జగన్‌కు అండగా నిలబడ్డారు. గోదావరి జిల్లాల్లోని 34 నియోజక వర్గాల్లో మెజారిటీ సీట్లను వైసీపీ గెలుచుకోవడంలో వారిదే కీలక పాత్ర. దానితో వారిని మంచి చేసుకోవడానికి సీఎం జగన్ కాపు నేస్తం.. ఓబీసీ ఆత్మీయ సమ్మేళనం వంటి కార్యక్రమాలు తెరపైకి తీసుకొచ్చారు. కాపులకు సీఎం సీటు అనేది తమకు తీరని కలగా ఉండడంతోపాటు దశాబ్దాల తరబడి తాము అన్యాయానికి గురవుతున్నామనే భావన కాపులలో బలంగా ఉంది. జనసేన అధినేత పవన్ కూడా కాపులకు అండగా ఉంటాననే హామీకి బదులు తనకు ఓట్లు వెయ్యలేదనే నిష్టూరాలు వారిని అయోమయానికి గురిచేస్తున్నాయి అంటారు కొందరు విశ్లేషకులు. మళ్లీ పొత్తులు ఉంటాయని ఆయన చెప్పడం... సీఎం సీటుపై తనకు ఆశలేదని చెప్పడం కూడా కాస్త గందరగోళానికి తెర తీస్తోంది. పవన్ తీసుకున్న ఈ స్టెప్‌తో ఇప్పుడు కాపులు మరోసారి మూడు రోడ్ల జంక్షన్‌లో నిల్చొని ఉన్నారు. ఆఖరి నిమిషంలో ఎవరికి జై కొడతారో అన్న ఉత్కంఠను కొనసాగిస్తున్నారు. ఒకరి విజయానికి దోహదపడతామో లేదో తెలియదు కానీ.. తాము ప్రత్యర్థులుగా అనుకునే వారిని ఓడించడానికి మాత్రం ముందుంటామని కొందరు కాపు నేతలు అంటున్నారు. అందుకు 2019 ఎన్నిలను ఉదాహరణగా చెబుతున్నారు. తమకు అండగా ఉండడంతోపాటు సరైన ప్రాతినిధ్యం కల్పించే వారికే మద్దతు పలకాలని డిసైడ్ అయినట్లు కాపు సామాజిక వర్గ నేతల అంటున్నారు. ఒకవేళ అదే జరిగితే కర్ణాటక ఎన్నికల్లో లింగాయత్‌లు పోషించిన పాత్రే ఏపీ ఎన్నికల్లో కాపులు పోషించడం ఖాయమంటూ ఇప్పటి నుంచే లెక్కలు వేస్తున్నారు ఎనలిస్ట్‌లు

# ఆగని నకిలీ ఓట్ల దందా

**హైదరాబాద్ :**

పోలీసులు ఎన్ని రకాల కఠిన చర్యలు చేపట్టినా నకిలీ నోట్ల దందాకు చెక్ పడడంలేదు. ఏదో కొత్త మార్గాన్ని ఎంచుకొని రెచ్చిపోతున్నారు. తాజాగా ఇలాంటి ఓ భారీ నకిలీ నోట్ల వ్యవహారం వెలుగులోకి వచ్చింది. నకిలీ కరెన్సీని తయారు చేస్తున్న అంతర్రాష్ట ముఠాను శంషాబాద్ పోలీసులు శనివారం పట్టుకున్నారు. వీరి దగ్గరం మొత్తం రూ. 11 లక్షల కరెన్సీని స్వాధీనం చేస్తున్నారు. శంషాబాద్ డీసీపీ నారాయణ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. 'ఏపీ అనకాపల్లి జిల్లా నర్సీపట్నంకి చెందిన తోమంద్ర రంజిత్ సింగ్, కొవ్వూరుకి చెందిన మలస్ల మోహన్ రావుని పట్టుకున్నాం.ఈ ముఠా నకిలీ కరెన్సీ నోట్లను సొంతంగా తయారు చేస్తున్నారు. రూ. 50, 100, 200, 500 నోట్లు ప్రింట్ చేశారు. రూరల్ ఏరియాస్ లక్ష్యంగా నకిలీ కరెన్సీ చలామణీ చేశారు. రాత్రి వేళల్లో రద్దీగా ఉండే షాపుల్లో కూడా నోట్లను మార్చుతున్నారు'అని చెప్పుకొచ్చారు. ఇక ప్రింట్ చేసిన దొంగ నోట్లను ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు, తెలంగాణలో ముఠా తమ ఏజెంట్లకు 1:3 నిష్పత్తిలో పంపుతున్నట్లు పోలీసులు గుర్తించారు. ఇద్దరిని అదుపులోకి తీసుకున్న అధికారులు ప్రస్తుతం వారి నుంచి సమాచారం రాబడుతున్నారు. వీరి వెనక ఎదైనా ముఠా హస్తం ఉందా అన్న కోణంలో విచారిస్తున్నారు.ఇదిలా ఉంటే ఈ ముఠా నకిలీ నోట్ల ముద్రణ అచ్చంగా ఫర్జీ వెబ్ సిరీస్‌ను తలపిస్తోంది. బాలీవుడ్ ఇటీవలై విడుదలైన ఫర్జీ వెబ్ సిరీస్‌లో షాహీద్ కపూర్ నకిలీ నోట్లను తయారు చేసే పాత్రలో కనిపించిన విషయం తెలిసిందే. తాజాగా వెలుగులోకి వచ్చిన ముఠా కూడా ఇలాగే దొంగ నోట్లను ముద్రించింది. నోట్ల తయారీ కోసం స్థానికంగా దొరికే కలర్స్, బాండ్ పేపర్, ప్రింటర్లు వాడారు. ఇక అనకాపల్లి జిల్లా నర్సీపట్నంలో నోట్లను ముద్రించి.. శంషాబాద్ తొండుపల్లిలోని 5 స్టార్ గ్రాండ్ హోటల్ కేంద్రంగా ఏజెంట్లకు సర్క్యులేట్ చేస్తున్నారు. శంషాబాద్ కేంద్రంగా నోట్లు తయారు చేసేందుకు వచ్చిన ముఠాను పోలీసులు పట్టుకున్నారు. పోలీసులు అదుపులోకి తీసుకున్న వారిలో ఒకరైన రంజిత్ సింగ్‌కు ప్రింటింగ్ ప్రెస్‌లో పనిచేసిన అనుభవం ఉంది. అలాగే డీటీపీ ఆపరేటర్‌గా పనిచేసిన అనుభవం ఉంది. ఈ నాలెడ్జ్ ద్వారానే దొంగ నోట్ల దందాకు తెర తీశాడు. ఫర్జీ సిరీస్‌లోనూ షాహిద్‌కు ప్రింటింగ్ ప్రెస్ పనిచేసిన అనుభవం ఉండడం కొసమెరుపు.

## మత్తు ఇంజెక్షన్లు స్వాధీనం

**విశాఖపట్నం**

విశాఖ నగరంలో టాస్క్ ఫోర్స్ పోలీసులు భారీగా మత్తు ఇంజెక్షన్లు పట్టుకున్నారు. అల్లిపురం లో మత్తు ఇంజెక్షన్లు,గంజాయి అమ్ముతున్న ముగ్గురు యువకులను రెడ్ హ్యాండ్ గా పట్టుకున్నారు. నిందితుల నుండి ఇంజెక్షన్లు,గంజాయి స్వాధీనం చేసుకున్నారు. సామాగ్రిని, నిందితులను టూ టౌన్ పోలీసులకు అప్పగించారు.

## కాంగ్రెస్ ఘనవిజయం

**బెంగళూరు**

దేశమంతటా ఉత్కంఠగా ఎదురుచూస్తున్న కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు ఎంతో ఉత్కంటను రేపాయి.రాష్ట్రవ్యాప్తంగా 36 కేంద్రాల్లో ఉదయం 8 గంటలకు ఓట్ల లెక్కింపు ప్రారంభమైంది.ఎగ్జిట్ పోల్స్ కు అనుగుణంగా కాంగ్రెస్ కు రావడంతో ఆ పార్టీ శ్రేణులు సంబరాలు చేసుకుంటున్నారు.కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీతో పాటు జేడీఎస్ పార్టీకి కూడా ఎదురుదెబ్బ తగిలింది. గత అసెంబ్లీ ఎన్నికల ఫలితాలతో పోలిస్తే ఈసారి జేడీఎస్ దారుణంగా దెబ్బతిన్నది. గత అసెంబ్లీ ఎన్నికల్లో 37 స్థానాల్లో గెలుపొందగా.. ఈ ఎలక్షన్స్‌లో 21 స్థానాలకే పరిమితమైంది. కుమారస్వామి కొడుకు నిఖిల్ సైతం ఈ ఎన్నికల్లో విజయం సాధించలేకపోయారు.ముందు నుంచి కాంగ్రెస్ పార్టీ హవా కొనసాగినా మ్యాజిక్ ఫిగర్ కు దాటి మరోసారి కర్ణాటక రాష్ట్ర రాజకీయాల్లో తిరుగులేని అతిపెద్ద రాజకీయ పార్టీగా అవతరించింది.

## బిజేపీ ఎం.పి దిష్టి బొమ్మ దగ్ధం

**విశాఖపట్నం**

ఆర్టీసీ కాంప్లెక్స్ గురజాడ విగ్రహం వద్ద మహిళా రెజ్లర్ల పోరాటానికి సంఘీభావంగా ఏపీ మహిళా సమాఖ్య , అఖిల భారత యువజన సమాఖ్య , అఖిల భారత విద్యార్థి సమాఖ్యల అధ్వర్యంలో రెజ్లర్ల ఫెడరేషన్ అధ్యక్షుడు బ్రిజ్ భూషణ్ చరణ్ సింగ్ దిష్టి బొమ్మ ను దగ్ధం చేశారు. భారత దేశానికి స్వర్ణ, సిల్వర్ పతకాలు సాధించిన మహిళా రెజ్లర్లు లను ఉత్తరప్రదేశ్ ఎం.పి ఉ రెజ్లర్ల ఫెడరేషన్ అధ్యక్షుడు బ్రిజ్ భూషణ్ చరణ్ సింగ్ లైంగిక వేదింపులకు పాల్పడుతున్నాడని ప్రధానికి, క్రీడా రంగానికి సంబధించిన అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోకపోవటం తో ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద 18రోజుల నుంచి ఆందోళన కొనసాగిస్తూ న్యాయం కోసం పోరాటం చేస్తున్నా వారిపై ఢిల్లీ పోలీస్ వారు మద్యం సేవించి వారిపై దాడులు చేయటం హేయమైన చర్యగా ఏపీ మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి అత్తిలి విమల అభివర్ణించారు. అలాగే బిజేపీ అదికారంలోకి వచ్చినప్పటి నుంచి దేశంలొ మరియు బిజెపి పాలిత రాష్ట్రాల్లో ఆర్. ఎస్ ఎస్ , విశ్వహిందూ పరిషత్ , బిజెపి ప్రతినిధులు మహిళలపై లైగింక దాడులు,హత్యలు విపరీతంగా పెరిగాయని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## పది ఉత్తమ ఫలితాలకు కారణం లీడ్ ప్రోగ్రాం

**విశాఖపట్నం**

పదో తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించడానికి లీడ్ ప్రోగ్రాం ప్రధాన కారణమని విశాఖ జిల్లా కలెక్టర్ మల్లికార్జున పేర్కొన్నారు. ఇటీవల విడుదలైన పది ఫలితాల్లో 570 మార్కులకు పైగా సాధించిన ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులను సిరిపురం బాలల ప్రాంగణంలో జిల్లా కలెక్టర్‌తో విందుకు ఆహ్వానించారు.అనంతరం జరిగిన సమావేశంలో కలెక్టర్ మల్లికార్జున మాట్లాడుతూ మొత్తం 82.68 శాతం ఉత్తీర్ణత సాధించడంపై ఉపాధ్యాయ సిబ్బందిని అభినందించారు. ఇందులో 570 మార్కులకు పైగా సాధించిన విద్యార్థులు 63 మంది ఉన్నారని తెలిపారు. ఆగస్టు 16 నుంచి అదనపు తరగతులు, 100 రోజుల ప్రణాళిక అమలు, సబ్జెక్ట్ నిపుణులతో నూతన ప్రశ్నపత్రాలపై అవగాహన కల్పించడం, సమష్టి కృషితో విజయం సాధ్యమైందన్నారు. డీఈవో చంద్రకళ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సూచనలు, సలహాలు అమలు చేసినట్లు తెలిపారు.

## కర్నాటక ప్రభుత్వానికి కేటీఆర్ శుభాకాంక్షలు

**హైదరాబాద్**

కర్ణాటక ఫలితాలపై మంత్రి కేటీఆర్ స్పందించారు. కర్ణాటక ఎన్నికల్లో కాంగ్రెస్ విజయంపై తెలంగాణ మంత్రి కేటీఆర్ ట్విట్టర్లో స్పందించారు. ఈ సందర్భంగా కర్ణాటకలో కొత్తగా ఏర్పాటైన కాంగ్రెస్ ప్రభుత్వానికి శుభాకాంక్షలు తెలిపారు. 'ది కేరళ స్టోరీ' కర్ణాటక ప్రజలపై ఎలాంటి ప్రభావం చూపలేకపోయిందో, కర్ణాటక ఎన్నికల ఫలితాలు తెలంగాణపై ఎలాంటి ప్రభావం చూపలేవు. నీచమైన, విభజన రాజకీయాలను తిరస్కరించినందుకు కర్ణాటక ప్రజలకు ధన్యవాదాలు. దేశంలో మౌలిక సదుపాయాల కల్పనకు బెంగళూరు , హైదరాబాద్ నగరాలు పోటీపడాలని కేటీఆర్ ట్వీట్ చేశారు.

## టీడీపీ హర్షం

**మదనపల్లె**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపక్షాల గొంతు నొక్కడానికి విడుదల చేసిన జీవో నెంబరు ఒకటిని న్యాయస్థానం రద్దు చేయడం పై మాజీ ఎమ్మెల్యే, టిడిపి ఇన్చార్జి దొమ్మలపాటి రమేష్ హర్షం వ్యక్తం చేశారు. నేడు మదనపల్లె పట్టణంలోని టిడిపి కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల పక్షాన నిలిచి వారి సమస్యల పై పోరాడకుండా ప్రతిపక్షాల గొంతు నొక్కేందుకు జీవో నెంబరు ఒకటిని వైకాపా ప్రభుత్వం అమలులోకి తెచ్చిందని ఆరోపించారు. దీనిని రద్దు చేసి రాజ్యాంగాన్ని కాపాడిన న్యాయస్థానానికి ధన్యవాదాలు తెలిపారు.

ప్రజా తపన
prajathapana.com

# "తురమ్ ఖాన్ లు" షూటింగ్ పూర్తి



తెలుగు ఇండస్ట్రీలో ప్రస్తుతం తెలంగాణ మట్టి కథలను, తెలంగాణ నేపథ్యంలో వస్తున్న పల్లె కథలను రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలు విశేషంగా ఆదరిస్తున్నారు. ఇదే తరహా తెలంగాణ పల్లె కథతో వస్తున్న సినిమా తురుమ్ ఖాన్ లు."స్టార్ ఫిల్మ్ ఫ్యాక్టరీ" బ్యానర్ పై ఎండీ. ఆసిఫ్ జానీ నిర్మాతగా, శివకళ్యాణ్ దర్శకత్వంలో రూపుదిద్దుకుంటున్న ఈ చిత్రం శంషాబాద్ లో జరిగిన ఆఖరి షెడ్యూల్ తో షూటింగ్ పూర్తి చేసుకుంది. పల్లెటూరు రివెంజ్ కామెడీ జానర్ లో మొదటి సారి మహబూబ్ నగర్ స్లాంగ్ లో తెరకెక్కెక్కించిన ఈ చిత్రంలో దాదాపు 90 శాతం కొత్త నటీనటులే నటించారు. చిత్ర దర్శకుడు శివకళ్యాణ్ మాట్లాడుతూ... 12 ఏళ్లుగా తెలుగులో ఎన్నో సినిమాలకి అసిస్టెంట్ డైరెక్టర్ గా, డైలాగ్ రైటర్ గా పనిచేసిన నాకు దర్శకుడిగా మొదటి సినిమా ఈ తురుమ్ ఖాన్ లు అని తెలిపారు. నన్ను, నా కథని నమ్మిన నిర్మాత ఆసిఫ్ జానీ కి ఎప్పుడూ కృతజ్ఞుడిగా ఉంటానన్నారు. ఈ ఆదునిక యుగంలో బ్రహ్మ, విష్ణు, ఈశ్వర్ అనే ముగ్గురు యువకులు ఒకే ఊరిలో పుట్టీపెరిగీ సరదాగా ఒకరినొకరు ఎలా ఆటపట్టించుకుంటారు, ఒకర్ని ఒకరు ఎలా ఏడిపించుకుంటారు అనే కాన్సెప్ట్ తో తెరకెక్కిన చిత్రం తురుమ్ ఖాన్ లు అన్నారు.నిర్మాత ఆసిఫ్ జానీ మాట్లాడుతూ.. బలమైన కథ, సహజమైన పాత్రలు ఉన్న ఈ చిత్రాన్ని క్వాలిటీగా రూపొందించడానికి ఎక్కడా, ఏ మాత్రం కాంప్రమైజ్ అవలేదని అన్నారు. సినిమా అనుకున్న దానికంటే బాగా వచ్చిందని అన్నారు. ఈ మంచి సినిమాని ప్రేక్షకులకు అందించడానికి భారీ ఎత్తున థియేటర్లలో రిలీజ్ చేయబోతున్నాం. ఇప్పుడు ఇది చిన్న సినిమాగా రిలీజ్ అవుతుందని.. ఒకసారి ప్రేక్షకులకు చేరువైన తర్వాత వారే దీన్ని పెద్ద సినిమా చేస్తారనే నమ్మకం ఉన్నట్లు నిర్మాత చెప్పారు.

# 'బూట్ కట్ బాలరాజు' నుంచి 'రాజు నా బాలరాజు' పాట లాంచ్



బిగ్‌బాస్' ఫేమ్ సోహెల్ టైటిల్ రోల్ లో శ్రీ కోనేటి దర్శకత్వంలో ఎం.డీ పాషా నిర్మిస్తున్న చిత్రం బూట్ కట్ బాలరాజు. మేఘ లేఖ, సునీల్, సిరి హన్మంత్, ఇంద్రజ ఇతర కీలక పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రాన్ని ఎం.డీ పాషా నిర్మిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ఈ చిత్రం ప్రమోషనల్ కంటెంట్ కి మంచి రెస్పాన్స్ వచ్చింది.తాజాగా ఈ చిత్రం నుంచి రాజు నా బాలరాజు పాటని హీరో విజయ్ ఆంటోనీ లాంచ్ చేసి చిత్ర యూనిట్ కి ఆల్ ది బెస్ట్ చెప్పారు.

ధమాకా కంపోజర్ భీమ్స్ సిసిరోలియో ఈ పాటని తనదైన శైలిలో ఫుట్ ట్యాపింగ్ నెంబర్ గా స్వరపరిచారు. శ్యామ్ కాసర్ల అందించిన సాహిత్యం ఈ పాటకు మరింత సొగసుని తీసుకొచ్చింది. స్వాతి రెడ్డి వాయిస్ పాటకు అదనపు ఆకర్షణగా నిలిచింది. ఈ పాట లో లీడ్ పెయిర్ కెమిస్ట్రీ బ్యూటీఫుల్ గా వుంది.ఈ చిత్రానికి ప్రముఖ డీవోపీ శ్యామ్ కె నాయుడు కెమెరా మెన్ గా పని చేస్తున్నారు. విజయ్ వర్ధన్ ఎడిటర్ కాగా విఠల్ కొసనం ఆర్ట్ డైరెక్టర్.

నటీనటులు: సయ్యద్ సోహెల్ ర్యాన్, మేఘ లేఖ, సునీల్, సిరి హన్మంత్, ఇంద్రజ, అవినాష్, సద్దాం, 'కొత్త బంగారు లోకం' వివేక్



# వైష్ణవ్ తేజ్ జోడీగా శ్రీలీల



బ్లాక్ బస్టర్ నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, మెగా చార్మింగ్ హీరో పంజా వైష్ణవ్ తేజ్‌తో ఓ యాక్షన్ ఎంటర్‌టైనర్‌ను నిర్మిస్తోంది. శ్రీకరా స్టూడియోస్ సమర్పిస్తున్న ఈ చిత్రానికి ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ సహ నిర్మాతగా వ్యవహరిస్తోంది. ఈ చిత్రాన్ని భారీ స్థాయిలో రూపొందిస్తున్నారు. నిర్మాతలు నాగ వంశీ, సాయి సౌజన్య ఎక్కడా వెనకాడకుండా.. ప్రేక్షకులకు థియేటర్లలో అద్భుతమైన అనుభూతిని అందించాలన్న ఉద్దేశంతో అత్యున్నత స్థాయిలో చిత్రాన్ని నిర్మిస్తున్నారు.

శ్రీకాంత్ ఎన్ రెడ్డి ఈ సినిమాతో దర్శకుడిగా పరిచయమవుతున్నారు. ఈ చిత్రాన్ని ఆయన అదిరిపోయే మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్ గా తెరకెక్కిస్తున్నారు. శ్రీలీల కథానాయికగా నటిస్తున్నారు. సినిమాకి కీలకమైన పవర్ ఫుల్ పాత్రలలో జోజు జార్జ్, అపర్ణా దాస్ నటిస్తున్నట్లు ఇటీవల చిత్ర బృందం అధికారికంగా ప్రకటించింది. ఇప్పటికే విడుదలైన ప్రచార చిత్రాలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకొని.. సినిమాపై అంచనాలను పెంచేశాయి.

అసురన్, ఆడుకలం వంటి జాతీయ అవార్డులు గెలుచుకున్న చిత్రాలకు సంగీతం అందించిన జి.వి. ప్రకాష్ కుమార్ మరోసారి సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ తో చేతులు కలిపారు. ఇటీవల వీరి కలయికలో వచ్చిన సార్/వాతి చార్ట్‌బస్టర్ గా నిలిచింది.

ఈ సినిమాలో కథానాయికగా నటిస్తున్న శ్రీలీల పాత్ర వివరాలను తాజాగా చిత్ర బృందం వెల్లడించింది. ఇందులో ఆమె ఉల్లాసభరితంగా, కొంటెగా ఉంటూ అందరి మనసులు దోచుకునే అందమైన 'చిత్ర' పాత్రను పోషిస్తున్నారు. తాను పోషిస్తున్న చిత్ర పాత్ర పట్ల శ్రీలీల ఎంతో ఉత్సాహంగా ఉన్నారు. ఇప్పటిదాకా చిత్రీకరించిన ఆమె పాత్రకు సంబంధించిన సన్నివేశాలన్నీ అద్భుతంగా వచ్చాయి.

త్వరలోనే ప్రేక్షకుల అంచనాలను రెట్టింపు చేసేలా ఈ మూవీ నుంచి అదిరిపోయే యాక్షన్ గ్లింప్స్ విడుదల కానుంది. ఎ.ఎస్ ప్రకాష్ ఆర్ట్ డైరెక్టర్‌గా పనిచేస్తున్న ఈ చిత్రానికి జాతీయ అవార్డు గ్రహీత నవీన్ నూలి ఎడిటర్ గా వ్యవహరిస్తున్నారు.

తారాగణం: పంజా వైష్ణవ్ తేజ్, శ్రీలీల, అపర్ణా దాస్, జోజు జార్జ్ తదితరులు

Printed, Published & Owned by K.Umadevi And Printed at Varadhi Publications,D.No:5-1-24/66 Lakshmipuram, Hindupur-515201,Sri Satya Sai District, Andhrapradesh.Published at D.No:5-1-24/66 Lakshmipuram, Hindupur-515201,Sri Satya Sai District, Andhrapradesh. EDITOR :K.Umadevi ,
e mail ID : b.nagaseshu47@gmail.com cell No:9985509053 RNI/APTEL/2021/80950